నవతెలంగాణ
1
వరంగల్
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

గోదాం నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-సంగెం

ది రైతు సేవా సహకార సంఘం కాపులకనపర్తి ఆధ్వర్యంలో సోమ్లాతండాలో గోదాం నిర్మాణానికి చైర్మన్ దొమ్మటి సంపత్, సర్పంచ్ గుగులోత్ మంగ్యానాయక్‌లు ఆదివారం భూమి పూజ చేశారు. సోమ్లతండా గ్రామ పరిధిలో గత సంవత్సరం రెండు గుంటల భూమిని సర్పంచ్ మంగ్యానాయక్ రైతుల సౌకర్యార్థం కాపులకనపర్తి సొసైటీకి కేటాయించారు. ఇట్టి గోదాం చుట్టుపక్క గ్రామాల రైతుల సౌకర్యం కోసం నిర్మించడం జరుగుతుందని చైర్మన్ దొమ్మటి సంపత్ తెలిపారు. నిర్మించడానికి భూమిని కేటాయించిన సోమ్లతండా సర్పంచ్, వార్డు సభ్యులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరుజుగుత్త గోపాల్, ఉపసర్పంచ్ రఘు, సొసైటీ వైస్ చైర్మన్ ముడిదే శ్రీనివాస్,స్థానిక డైరెక్టర్లు కిషన్ నాయక్, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

సంరక్షలో ఉచిత కార్డియాక్ వైద్యశిబిరం



నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని వెంకట్రామ జంక్షన్ సమీపంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నేడు సోమవారం నుండి వారంపాటు ఉచిత కార్డియాక్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిడ్డి శ్రావణ్ కుమార్, మెడికల్ డైరెక్టర్ అజిత్ మొహమ్మద్ తెలిపారు. ఆదివారం సంరక్ష హాస్పిటల్‌లో ఉచిత కార్డియాక్ హెల్త్‌చెకప్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే వారోత్సవాలలో భాగంగా ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉచితంగా కన్సల్టేషన్, ఈసీజీ, బీపీ, షుగర్ వైద్యపరీక్షలు చేయనున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు దినేష్, మాధవి, శ్రావణ్ కుమార్, సిద్ధార్థ ప్రసాద్, లతా, శ్రీనివాస్, దుస్స, తదితరులు పాల్గొన్నారు.

'తూర్పు' బీఆర్ఎస్‌లో అసంతృప్తితో గందరగోళం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పట్ల పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి తీవ్రమవుతుంది. పలువురు కార్పొరేటర్లు ఎమ్మెల్యే వైఖరిపట్ల అసంతృప్తితో వున్నారు. ఒకనాడు కార్పొరేటర్లందరిపై పట్టుసాధించిన ఎమ్మెల్యే నరేందర్, తాజా పరిణామాలనుబట్టి పట్టుకోల్పోయినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తాజాగా కార్పొరేటర్లు అత్యంత రహస్యంగా సమావేశం నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలు, కాంట్రాక్టర్ల నుండి నేరుగా కమీషన్లు తీసుకోవడం, నేరుగా సమస్యలను పరిష్కరిస్తూ కార్పొరేటర్ల వద్దకు ఎవరూ వెళ్లొద్దని హుకూం జారీ చేయడం పట్ల కార్పొరేటర్లు తీవ్ర ఆగ్రహంతో వున్నారు. మేయర్ వద్దకు కూడా వెళ్లకుండా కార్పొరేటర్లను అడ్డుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పలువురిపై కేసులు పెట్టించినట్లు ఎమ్మెల్యేపై ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో 'తూర్పు'లో అసమ్మతి కార్పొరేటర్లు రహస్య సమావేశం పెట్టుకొని ఎమ్మెల్యే వైఖరిపై చర్చించారు. ఈ విషయంపై పార్టీ రాష్ట్ర నాయకత్వం సీరియస్ కావడంతో ఎమ్మెల్యే మళ్లీ పలువురు అసమ్మతి కార్పొరేటర్లను చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. ఈ సమావేశానికి సైతం పలువురు అసమ్మతి కార్పొరేటర్లు డుమ్మా కొట్టినట్లు సమాచారం.

అధిష్టానం సీరియస్... అప్రమత్తమైన నన్నపనేని

వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్‌లో అసమ్మతి కొనసాగుతుంది. నియోజకవర్గంలోని కార్పొరేటర్లలో ఎమ్మెల్యే వ్యవహారశైలి పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వ్యవహారశైలి, ఒంటెద్దు పోకడలపై అసమ్మతి కార్పొరేటర్లు రహస్యంగా సమావేశం నిర్వహించుకోవడం, ఆయన ప్రవర్తనపై చర్చించుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ టికెట్ ఈసారి దక్కదని బలమైన ప్రచారం జరిగిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ 'నన్నపనేని'ని అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని కార్పొరేటర్లు భావిస్తున్నారు. ఎవరిని ఖాతర్ చేయకపోవడం, ఒంటెద్దు పోకడలతో ఆయా డివిజన్‌లలో కార్పొరేటర్లకు, డివిజన్ అధ్యక్షులకు సంబంధం లేకుండా సమస్యలను పరిష్కరిస్తానని చెబుతుండడం కార్పొరేటర్ల ఆగ్రహానికి గురయ్యారు. మేయర్ వద్దకు వెళ్లవద్దని హుకూం జారీ చేయడంపై కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

మేయర్ వద్దకు కార్పొరేటర్లు వెళ్లకుండా స్థానికసమస్యలను ఎలాపరిష్కరించ గలుగుతామని కార్పొరేటర్లు ప్రశ్నిస్తున్నారు. ఆయా డివిజన్‌లలో జరుగుతున్న పనులను నేరుగా ఎమ్మెల్యే వెళ్లి ప్రారంభించడం కూడా వారి ఆగ్రహానికి కారణమైంది. కాంట్రాక్టర్ల నుండి కమిషన్‌లు తీసుకుంటున్నాడని ఎమ్మెల్యేపై కార్పొరేటర్లు ఆరో పిస్తున్నారు. ఈ క్రమంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వ్యవహారశైలిని తీవ్రంగా వ్యతిరేకిస్తు న్న అసమ్మతికార్పొరేటర్లు తీవ్రఆగ్రహంతో వున్నారు.

నాయకత్వం సీరియస్.. నలుగురు కార్పొరేటర్లు డుమ్మా..

'తూర్పు'లో కార్పొరేటర్లు ఎమ్మెల్యే వ్యవహారశైలిపై రహస్యంగా సమావేశం నిర్వహించుకున్న విషయంపై సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్‌పై రాష్ట్ర పార్టీ నాయకత్వం సీరియస్ అయినట్లు సమాచారం. ఎన్నికలు వస్తున్న తరుణంలో కార్పొరేటర్లలో నెలకొన్న అసమ్మతిపై ఎమ్మెల్యేకు క్లాస్ ఇచ్చినట్లు తెలిసింది. వెంటనే కార్పొరేటర్లందరితో చర్చించి సమన్వయం చేసుకోవాలని పార్టీ నాయకత్వం ఆదేశించింది. ఈ మేరకు ఎమ్మెల్యే వెంటనే అసమ్మతి కార్పొరేటర్లతోసమావేశమై సమన్వయం కోసం ప్రయత్నించారు. ఈ సమావేశానికి సైతం 4గురు కార్పొరేటర్లు గైర్హాజరైనట్లు సమాచారం. అసమ్మతి కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మళ్లీ రాజధానికి వెళ్లి పార్టీ నాయకత్వం దృష్టికి సమావేశం వివరాలను నివేదించారని తెలిసింది. ఏదేమైనా పలు వ్యాపారాలు చేసుకుంటున్న కార్పొరేటర్లను సైతం ఎమ్మెల్యే బెదిరించినట్లు ఆరోపణలున్నాయి. దీంతో కార్పొరేటర్లు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని సమాచారం.

ఈ నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌కు వ్యతిరేకంగా అత్యంత గోప్యంగా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని తమ రాజకీయ భవిష్యత్తు గురించి, ఎమ్మెల్యే వైఖరిపై చర్చించినట్లు సమాచారం. ఈ పరిణామాలు 'తూర్పు' బీఆర్ఎస్‌లో నెలకొన్న విభేధాలను బహిర్గతం చేశాయి.

నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యూఎం సీ ప్రధాన కార్యాలయంలో నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదు లు ఇచ్చుటకు జీడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూ డదని ఆయన కోరారు.

అన్నారం షరీఫ్ దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గాలో ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.6 కోట్లతో నిర్మించిన అన్నారం చెక్ డ్యామ్‌ని, అలాగే రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్,మాజీ జెడ్పీటీసీ లు మేడిశెట్టి రాములు, పంతులు నాయక్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు షబ్బీర్, సర్పంచ్ యశోద, పంచాయతీ కార్యదర్శి మోయినొద్దీన్, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

16వ డివిజన్ బీజేపీలో అంతర్గత వర్గపోరు.!



నవతెలంగాణ-వరంగల్

16 డివిజన్‌లో బీజేపీలో అంతర్గత వర్గ పోరు తాండవిస్తున్నదని, కొన్ని ఏళ్ల నుండి నడుస్తున్న వర్గ పోరు ఆదివారం 16 డివిజన్ కీర్తి నగర్‌లో బహిర్గతంగా వెలువడిందని ప్రజలు చర్చించుకుం టున్నారు.ఇటీవల బీజేపీలోకి చేరిన ప్రముఖ డాక్టర్ వగడాల కాళీ ప్రసాద్ రావు అదేవిధంగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆదివారం 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీలో ఉదయం 8 గంటలకే స్థానిక కాలనీలో ఉన్న ఒక టెంపుల్‌లో పూజనిర్వహించుకొని అనంతరం సమావేశం నిర్వహిస్తామని డివిజన్ బీజేపీ నాయకులకు సమాచారం ఇచ్చినప్పటికీ, రెండు వర్గాలుగా విడిపోయి బీజేపీ సీనియర్ నాయకులు గోదాసి చిన్న కీర్తి నగర్‌లో ఇంటింటికి వెళ్లి జనాన్ని సమ కూర్చారు.చిన్న వర్గం ఒక చోట సమావేశం నిర్వ హించాలని చెప్పిన వినకుండా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అశ్వినికుమార్ వేరొక చోట సమావేశం నిర్వహించాలని తెలుపగా వచ్చిన ముఖ్య నాయకులు అశ్వినికుమార్ చెప్పిన చోటనే సమావేశం నిర్వహించడం వల్ల, సీనియర్ నాయకుడు గోదాసి చిన్న వర్గీయులు గంటల తరబడి వేచిచూసి, వచ్చిన జనం నిరాశ తో వెనుతిరిగి ఇంటికి వెళ్లిపో యారని సమాచారం. ఇది ఇలా ఉంటే ఓ టెంపుల్‌లో పార్టీ గుర్తులతో కండువాలు కప్పుకొని రావద్దని వినాయక ఉత్సవాల నిర్వాహకులు ముందుగా నిరాకరించారు. వినాయక ఉత్సవాల నిర్వాహకుల్లో ఒకరైన లక్ష్మణరావు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అశ్విని కుమార్‌లు చాలా సేపు వాగ్వాదం చేసుకున్నారు. ఎట్టకేలకు పూజలు నిర్వహించుకున్న పిదప వెళ్ళిపోయారు.

ఘంటసాల గానావధానం గాయకుడి సన్మానం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరంలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో ఆదివారం పద్మశ్రీ ఘంటసాల గానావధానం కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కె.రామకిషోర్ నిర్వహణలో జరిగిన ఘంటసాల జీవిత కట్టాలను నటీనటులు, ఆడి పాడి అలరించారు, ముఖ్యంగా గంటశాల జీవిత చరిత్రకు సంబంధించిన నాటిక ఆయన పాడిన ఆల్ టైం హిట్స్ వీక్షకులను కట్టిపడేసాయి. ఒరిస్సా కళాకారులచే ఆద్యంతం ఆకట్టుకునేలా కార్యక్రమం కొనసాగింది.ఘంటసాలపాటలతో, గంటసాల జీవిత నాటికలలో నటించి అలరించిన ఒరిస్సా పర్లాకిమిడికి చెందిన డాక్టర్ సయ్యద్ రహమతుల్లా, గాయని సావిత్రి ప్రభాకర్ తో పాటు ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు డాక్టర్ కె రామకిషోర్ రామన్నపేటకు చెందిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ బారితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చారిటబుల్ నిర్వాహకలు శాలువాలతో స త్కరించి ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఘంటసాల అభిమానులు ప్రేక్షకులు హాజరయ్యారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

నేడు నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఆదివారం కోరారు. మండలంలోని పలు గ్రామాల ప్ర జా ప్రతినిధులు విద్యార్థులు ఉ ద్యోగులు అంబేద్కర్‌వాదులు అన్నివర్గాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పర్యాటకరంగం ద్వారా చరిత్రపై అవగాహన కల్పించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

పర్యాటకరంగం ద్వారా ప్రజలకు, విద్యార్థులకు చరిత్రపై అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27ను పురస్కరించుకొని ఆదివారం ఖిలా వరంగల్‌లో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వాక్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాలు జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీ చింతల్ గ్రౌండ్ నుండి ఖిలా వరంగల్‌కోట లోపలి వరకు కొనసాగుతూ పర్యాటక దినోత్సవం విశిష్ఠత, స్వచ్ఛత హిసేవా, రాబోయే ఎన్నికల్లో నేను ఓటు హక్కు వినియోగంపై నినాదాలు చేస్తూ ప్లే కార్డులు చేతబూని ప్రజల్లో చైతన్యం కల్పించారు. అనంతరం కోటలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అద్భుతమైన చారిత్రక సంపదవుందని, ప్రతీ ఒక్కరూ మన చరిత్ర, సంస్కృతిని తెలుసుకోవాలన్నారు. కమీషనర్ షేక్ రిజ్వన్‌బాషా మాట్లాడుతూ అందరూ భాగస్వాములై ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇదేరోజు ఎన్ఎస్ఎస్ డే కూడా కావడం విశేషం అని తెలిపారు.పర్యాటక దినోత్సవం సందర్భంగా మంగళవారం భద్రకాళి బండ్ వద్ద బోటింగ్ యూనిట్‌ను ప్రారంభించనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ కుసుమ సూర్య కిరణ్ చారిత్రక ప్రదేశాలను, పర్యాటక దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఊమా దమోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి,తహశీల్దార్ నాగేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కే.శ్రీనివాస్‌రావు, గైడ్ రవియాదవ్,మైదంరాజు, సగర్ల శ్రీనివాస్,పర్యాటక సిబ్బంది లోకేష్,ఖాదర్‌పాషా, ఆర్కియాలజీ సిబ్బంది బాషా, టూరిజం కార్పొరేషన్ అజయ్, స్థానికులు బెల్లంకొండ రమేష్, రావుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమంలో సతులకు బదులు పతులు





నవతెలంగాణ-సంగెం

ఆదివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని గృహలక్ష్మి పథకం లబ్ధిదారులైన 610 మందికి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ అధికారిక కార్యక్రమం ఆశాలపల్లి కూచన గార్డెన్స్‌లో ప్రభుత్వ అధికారుల సమక్షంలో జరిగింది. ఈ సమావేశంలో స్టేజీపైన మహిళా సర్పంచులకు బదులు వారి భర్తలు కూర్చోవడం చర్చనీయాంశమైంది. డిఆర్డిఏ పీడీ సంపత్‌రావు, తహశీల్దార్ రాజ్‌కుమార్, మండల అధికారులు అదే సమావేశంలో అదే స్టేజిపై ఉన్న ప్పటికీ ఎవరు స్పందించకపోవడం స్టేజీ కింద ఉన్నవాళు విస్మయానికి గురయ్యారు. తిమ్మాపురం సర్పంచ్ గన్ను శారదకు బదులుగా ఆమె భర్త సంపత్, కొత్తగూడెం సర్పంచ్ వాసం ర జితకు బదులుగా ఆమె భర్త సాంబయ్య ఆసీనులవ్వడం అక్కడి కి వచ్చినవారు ఇదేమిటని చర్చించుకున్నారు.

పురుషులతో సమానంగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజకీయ నాయకులు, అధికారులు సందేశాలతోనే సరి పెడతారు. కానీ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజాప్రతినిధులైన మహిళలకు సరియైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. లోకసభలో మహిళా బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందగా, ఇలాంటి సంఘటనలు మహిళా బిల్లుకు న్యాయం చేయగలవా? అనే సందేహం వెలుబుచ్చారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరూరి శంకుస్థాపన



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గ్రామాల రూపు రేఖలు మార్చిన దార్శనికుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్‌ని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పేర్కొన్నారు. మండలంలోని అన్నారం షరీఫ్,దూపతండా, పెద్దతండా, మోత్యాతండా, రావూరు, అనంతారం గ్రామాల్లో రూ.15కోట్లతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, వైకుంఠధామం, బీటీరోడ్లు, చెక్‌డ్యాం బ్రిడ్జి, పల్లెప్రకృతి వనం, రైతు వేదిక, అంతర్గత సీసీరోడ్లకు ఎమ్మెల్యే రమేష్ శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యేకు ఆయాగ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ల, కోలాటలు, డిజే పాటలతో సందడి చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో తెలంగాణ పల్లెలు దేశానికే రోల్ మాడల్‌గా నిలుస్తున్నాయన్నారు. రైతుబంధు, బీమా, 24 గంటల కరెంట్, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.దళితబంధుతో దళితులు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. కులవత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. మహిళా సంక్షేమం, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. పల్లెప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అభివృద్ధి మనకళ్ల ముందు కనిపిస్తోందన్నారు.అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాల రూపకల్పన చేస్తున్నారని, అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను రోడ్లు అడగ.. ఇండ్లే అడుగుతా : చల్లా

గృహలక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగెం

పరకాల నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకంలో 3వేల ఇండ్లను సీఎం కేసీఆర్ మంజూరు చేశారని కానీ ఈరోజు జరిగిన సభలు చూసినాక ఇల్లు కట్టుకునేవారు ఎంతో సంతోషంగా కనిపించారని అందుకే నా ప్రజల సంతోషం కోసం నేను ఇక రోడ్లు అడగనని ఇండ్లే కావాలని సీఎంను అడుగుతానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆశాలపల్లిలో కూచనా గార్డెన్స్‌లో మండలంలోని 610 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి వారి ఇంటి నిర్మాణ కలను నెరవేర్చిన సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ఇళ్లలేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం వరంగా మారిందని తెలిపారు. ఖాళీస్థలం ఉండి ఇళ్ల లేని అర్హులైన నిరుపేదలందరికి ఈ పథకం కింద రూ.3 లక్షలు ప్రభుత్వం అందజేస్తుందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం మొదటి విడతలో లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేశామని,త్వరలోనే మరో విడతలో మరింత మంది లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు.

వారికే గ్యారెంటీ లేదు ప్రజలకు ఎక్కడి గ్యారంటీలు...

కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ కే గ్యారెంటీ లేదు. ఇప్పటివరకు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించని పార్టీ, ప్రజలకు ఆరు గ్యారంటీలు అంటుంది. తెలంగాణ బడ్జెట్ రూ.2.57లక్షల కోట్లు కానీ కాంగ్రెస్ చెప్పే పథకాలకు రూ.2.92 లక్షలకోట్లు కావాలి. అంటే సాధ్యం కానీ హామీలతో ఊకదంపుడు మాటలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని అన్నారు. అలాంటి వారిని ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, డిఆర్డిఓ సంపత్‌రావు, తహశీల్దార్ రాజకుమార్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసునూరి సారంగపాణి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, అధికారులు,మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి చెందిన శ్రీ రామోజు సక్కుబాయి,పాత ముగ్దుంపురం కు చెందిన ఎండి.ఆమోద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ యువ నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి తన వంతుగా రూ.50 కేజీల బియ్యం చొప్పున అందజేశారు.ఈ పరామర్శలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, ఖాదర్‌పేట ఎంపీటీసీ దారావతు శ్రీను, కుసుమ నరేందర్, కందగట్ల సాంబయ్య,ఎండి భాష,ఎండీ అంకుస్,వల్ల భరత్ పాల్గొన్నారు.



అభివృద్ధికి ఆమడ దూరంలో విలీన గ్రామాలు

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ కార్పొరేషన్ చేసేటప్పుడు పరకాల నియోజకవర్గం నుండి 15,16,17 గ్రామాలను గ్రేటర్లలో విలీనం చేసుకున్నారు. అవి ఇప్పటికీ అభివృద్ధి కి అమాడ దూరంలో ఉన్నాయని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి అన్నారు. బల్దియా పరిధి 16వ డివిజన్ కీర్తినగర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయ కులు డాక్టర్ కాళీప్రసాద్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి హాజరై మాట్లాడారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోట్ల రూపాయలు సంపాదించారు. వాళ్ల ఇచ్చిన డబ్బులు, బంగారం తీసుకొని ఈసారి మాత్రం కేసీఆర్‌ను గద్దె దించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకుంటే ముఖ్యమంత్రి కేసీ ఆర్ మాత్రం అప్పుల తెలంగాణ చేశారన్నారు. తెలంగాణ వస్తే నిరుద్యోగుల బతుకులు బాగుపడతాయ నుకుంటే మరింత దుర్భర పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి వాళ్ళ ఇంట్లోనే ఐదు ఉద్యోగాలు ఇచ్చుకున్నడని రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్న కేసీఆర్‌ను గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అశ్విని కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గౌరమ్మ తనయుడికి ఘనమైన పూజలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

అన్ని దానాల కెల్లా అన్నదానం ఎంతో శ్రేష్టమని ఎస్సై తోట మహేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెరువు కొమ్ముతండా లో గ్రామస్తులు, యూత్ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుడికి వేద పండితులు, బోడ మురళి నాయక్‌ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన పాల్గొని వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ ప్రారంభించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, వార్డు మెబర్లు బోడ దంజీ, ఈర్య మంగీలాల్, బాల్య, అను క్, యూత్‌నాయకులు బోడ శ్రీను, వెంకన్న, శ్రీనివాస్, బద్రు, రాజు, ప్రసాద్, గణేష్, రాజేందర్, రాము, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత: జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురిఅవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శాయంపేట గ్రామంలోని నేతాజీ కాలనీలో ఆదివారం ఎంపీటీసీ దైనంపల్లి జమున, ఉప సర్పంచ్ సుమన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, గుండెకారి రజిత శ్రీనివాస్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి శంకరాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు హరి, బుచ్చిబాబు, రమేష్, శంకర్, రంజిత్ పాల్గొన్నారు.

గృహాలను నిర్మించుకోండి.. వెంటనే డబ్బులు ఇప్పిస్తాం



నవతెలంగాణ-ఆత్మకూర్

గృహలక్ష్మి పథకంలో కావలసిన వారికి ఇండ్లు ఇవ్వడమే మా లక్ష్యమని మంజూరైన వారు గృహాలను నిర్మించు కుంటే వెంటనే వారికి డబ్బులు ఇప్పించే బాధ్యత మాదేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆత్మకూరు మం డల కేంద్రంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ గృహాలు కావలసిన వారు మాకు తెలియ జేస్తే వారికి వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పూజారి రాము,మండల కో ఆప్షన్ నెంబర్ అంకుస్,గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్, ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి, భాషబోయిన సాగర్ , మంతుర్తి రమేష్, విద్యా కమిటీ చైర్మన్ కొర్నెల్,వార్డు నెంబర్లు వెల్దె జమున,కోటయ్య పూజారి రాంగోపాల్, పొగాకుల సంతోష్, మొగిలి మొదలగు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ కార్యక్రమంలో నాయిని



నవతెలంగాణ-హన్మకొండ

సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే మహోన్నత బాధ్యత గురువులదేనని సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పతనం డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణా ఆల్ ప్రైవేటు టీచర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్స్ అవార్డ్ కార్యక్రమం ఆదివారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. తెలంగాణా ఆల్ ప్రైవేటు టీచర్స్ అసోషియేషన్ (టీఏపీటీఏ) ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చందర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హజారై బెస్ట్ టీచర్స్ గా ఎంపికయిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంశా పత్రాలను అందచేసారు.అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ నాన్న మొదటి గురువులైతే ఆ తర్వాత సమాజంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్దులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అని అందుకే పెద్దలు మాతదేవో భవ.. పితదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారని ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర చాల ముఖ్యమయినదని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా మార్చే బాధ్యత గురువులదే అని అన్నారు.ఉపాధ్యాయ వత్తిలో రాణించడం అంత తెలికైయిన విషయం కాదని విద్యార్థులకు జ్ఞానాన్నే కాదు విలువలను ధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని వారికి అందించాలని అదే సమయంలో విద్యార్థులకు క్రమశిక్షణను కూడా అలవాటు చేయాలని కోరారు.ఇంతటి విద్యను అందించే గురువులను ఎంత ప్రశంశించిన తక్కువే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు, చదలవాడ మల్లికార్జున్ రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి. వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఎం. రమేష్, లీగల్ అడ్వైసర్ ఎం. రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు 1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం

నవతెలంగాణ-హన్మకొండ

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అన వెంటనే టిపిఎస్సి చైర్మన్ ను బర్తరఫ్ చేసి నిరుద్యోగులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడానికి ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ బాధ్యత వహిస్తూ బాధ్యులకి న్యాయం చెయ్యాలని గ్రూప్ 1 బాధితులతో హన్మకొండ సెంట్రల్ లైబ్రరీ ముందు పబ్లిక్ గార్డెన్ దగ్గర రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయిక్రిష్ణ, స్టాలిన్ మరియు గ్రూప్ 1 అభ్యర్థులు పాల్గొన్నారు.

అక్టోబర్ 1న బుద్ధ భవన్ నూతన భవనానికి భూమి పూజ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కుమార్ పల్లి బుద్ధ భవన్ పునర్నిర్మానంలో భాగంగా అక్టోబర్ ఒకటవ తేదీ 2023 ఉదయం 10 గంటలకు హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తారు బుద్ధ భవన్ కుటుంబ సభ్యులు ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పాల్గొంటారని తెలియజేస్తూ ఈరోజు ఉదయం బుద్ధ భవన్ ప్రాంగణంలో కరపత్రం ఆవిష్కరించారు ఈ కరపత్రాన్ని బుద్ధ భవన్ అభివద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బిఆర్ అంబేద్కర్, వంగల సుదర్శన్ పునర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బిఆర్ లెనిన్, కార్యదర్శి గోకారపు శ్యాం కుమార్ కన్వీనర్ మరియు ఫైనాన్స్ కమిటీ చైర్మన్ కుసుమల్ల జితేందర్ నాథ్, సలహాదారుడు అంకేసరపు సారయ్య పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు బూజుగుళ్ల సర్వేశ్వర్ ,ఎస్ గణేష్, సాధు వేణు, పీసరి లక్ష్మణ్,యాళ్ల సంజయ్, ఒగ్గుల కన్నిసోటాల వినయ్, సోటాల శోభారాణి గూడెం భాగ్యరాణి, మంచాల నిర్మల, వార్డు పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

అక్టోబర్ 1న గౌడ గర్జన సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న గౌడులు ఐక్యమై అక్టోబర్ 1న గౌడ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ జేఏసీ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్ లు తెలిపారు. ఆదివారం ఫాతిమానగర్ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్ లు హాజరై మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు అసెంబ్లీ జనరల్ స్థానాల్లో ఖచ్చితంగా ఒక్క సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో గౌడులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వం గౌడలను విస్మరించిందని, ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షలు రూపాయలు ప్రకటించాలని కోరారు. 560 జీవో ప్రకారం ప్రతి గౌడ సొసైటీకి ఐదు ఎకరాల భూమి, గౌడ కులస్థుల కోసం 10 లక్షల తో గౌడ బంద్ ఏర్పాటు చేయ్యాలన్నారు. గీతా కార్మికుల మరణాలను తగ్గించేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా సేఫ్టీమోకులు, మోపైడ్ వాహనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, నకరికంటి మోహన్ గౌడ్, పులి మోహన్ గౌడ్, శ్రీపతి రమేష్ గౌడ్, కురిమిళ్ల శ్రీనివాస్ గౌడ్, బొల్లికొండ యాదగిరి గౌడ్, బత్తిని రాజు కుమార్, కునూరు రంజిత్ గౌడ్, గట్టు యుగేందర్ గౌడ్, మార్క సునీల్ గౌడ్, పంజల జ్ఞానేశ్వర్ గౌడ్, ఎరుకొండ రమేష్ గౌడ్, కంకటి సాగర్, శ్రీనాధ్, బొమ్మగాని అధర్వ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కొనసాగుతోందని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 48 వ డివిజన్ పరిధిలో రూ.20 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ లను ఆదివారం వినయభాస్కర్ ప్రారంభించి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కూడా తాను శాసనసభ్యులుగా ఉన్నానని, నాడు నియోజకవర్గ మొత్తానికి కూడా ఐదు కోట్లు అభివద్ధి నిధులు రాలేదని, కానీ నేడు ఒక్కో డివిజన్‌లో రూ.20 కోట్ల నుంచి 50 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు వేల సంఖ్యల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారులు ఉన్నారన్నారు. గత పాలకుల హయాంలో రాష్ట్రంలో జరిగింది ఏమీ లేదు,నేడు ఎలక్షన్లు వస్తున్నాయి అందరూ వస్తారని, కరోనా సమయంలోనైయినా కష్టకాలంలోనైయినా నేను ప్రజల మధ్య ఉన్నానన్నారు.అన్ని వర్గాలకు అండగా ఉంటానని, కార్యకర్తల సంక్షేమానికి పాటుపడతానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళడమే కాకుండా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, 48వ డివిజన్ అధ్యక్షులు హరినాథ్, శ్రీకాంత్ చారి, హరి శంకర్, శంకర్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చెప్తున్న ఆరు పథకాలకు గ్యారంటీలు సాధ్యమా



కాంగ్రెస్, బిజెపి పార్టీల బూటకపు మాటలు నమ్మవద్దు

గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూర్/దామెర

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు కానీ..టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెబుతున్న ఆరు గ్యారంటీ పథకాలు సాధ్యమవుతాయని పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి దుయ్యబట్టారు. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్ లో మండల పార్టీ అధ్యక్షులు లేతకుల సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గృహలక్ష్మి మంజూరు పత్రాలను ఆత్మకూర్, దామెర మండల లబ్దిదారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణను భారతదేశానికే ఆదర్శంగా తీర్చి దిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.ఇన్ని పథకాలు భారతదేశంలో ఎక్కడ ఇవ్వడం లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అందిస్తున్నామన్నారు. నిరుపేదలందరికీ గృహలక్ష్మి పథకములోగృహాలను కేటాయిస్తున్నామన్నారు. గృహలక్ష్మి, దళితబంధు పథకాలలో లబ్దిదారులు నాయకులకు, అధికారులకు చిల్లి గవ్వ ఇవ్వకూడదన్నారు. ఎవరైనా బలవంతం చేస్తే నేరుగా నాకు ఫోన్ చేయండని లబ్దిదారులకు హామీ ఇచ్చారు. దళిత బంధు పథకం పొందిన లబ్దిదారులు కూడా గృహలక్ష్మి లో గృహాలు నిర్మించుకోవచ్చున్నారు. ప్రభుత్వం నుంచి మరిన్ని గృహలక్ష్మి గృహాలను తీసుకొని వస్తానని వేగవంతంగా నిర్మాణం చేసుకున్న వెంటనే మీ ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. ప్రజలకు నిస్వార్థంగా పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వమని ఎమ్మెల్యే కొనియాడారు. పరకాల నియోజకవర్గంలో బిజెపికి విత్తనమే లేదు కాని నన్ను ఓడిస్తారట అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి దిక్కులేదు రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందిస్తానని చెప్పడం సిగ్గుచేటన్నారు. వృద్ధులకు రూ.2000 పింఛనీయనోళ్ల నెలకు రూ.4000 పింఛన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల బూటకపు మాటలు నమ్మవద్దని గ్రామాల్లోకి వస్తే నిలదీయాలని పిలుపునిచ్చారు. మాకు తిరుగులేదు వచ్చేది మేమేనని ఎమ్మెల్యే ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిరుపేద మహిళలను బ్యాంకులు జీరో అకౌంట్ ఓపెన్ చేస్తే మేము డబ్బులు వేస్తామని మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.గ్రామాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచే వరదలాగా నిధులు తెచ్చి అభివద్ధి చేశానన్నారు. బిజెపి మోసగాళ్ల మాయ మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది ఏమీ లేదని బిజెపి నేతలు చేసిన తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈసభలో ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, తహసిల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్, దుంపలపల్లి బుచ్చిరెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, పూజారి రాము, జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గండు రాము, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ,సర్పంచులు సావురే కమల రాజేశ్వరరావు, అర్షం బలరాం మచ్చిక యాదగిరి, బోళ్ల నరేష్, రాంపీసా మనోహర్, రబియాబి హుస్సేన్,మాదాసి రజిత రమేష్ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్, ఎం సి పి ఐ (యు), కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీలో చేరారని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, బిఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎం సి పి ఐ (యు), కాంగ్రెస్ పార్టీలో చెందిన మాదాసి సతీష్, నాగవెల్లి రత్నాకర్, కూసం యాదయ్య, గాదం సాయిలు గండ్ర జ్యోతి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పి ఎ సి ఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దూలం నాగరాజు, డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి వేణు, సురేంద్ర చారి, ఇంద్రయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేయాలి: కలెక్టర్



నవతెలంగాణ-హనుమకొండ

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హన్మకొండలోని ఏకశిల హాస్పిటల్ యజమాన్యం హార్ట్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం కోసం హన్మకొండ ఏకశిలా హాస్పిటల్ నుండి పబ్లిక్ గార్డెన్ వరకు 2కే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ,క్రైమ్ డిసిపి మురళి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి గుండె సమస్యలు వస్తున్నాయని గుండె సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరు విధిగా వాకింగ్,వ్యాయామం చేయాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు కూడా సిపిఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు సీపీఆర్ పై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు. గుండె సమస్యల నుండి బయటపడేందుకు ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు.

మహమ్మద్ రహీంకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మహమ్మద్ రహీం ఎంపికయ్యారు. ఆదివారం హన్మ కొండ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందర్ లాల్ చౌహాన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పుర స్కారం-2023 అనుకుంటు న్న మహమ్మద్ రహీమ్ ఖాన్.ఈ సందర్భంగ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మహమ్మద్ రహీమ్ ఖాన్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి సహకరించిన (తాప్ట)రాష్ట్ర,జిల్లా కమిటీకి మరియు ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అంతర్జాతీయ వైద్య సదస్సుకు డాక్టర్ కూరపాటి రమేష్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేరళ వారు నిర్వహించిన అంతర్జాతీయ వైద్య సదస్సుకు ప్రత్యేక ఆహ్వానం మేరకు మన వరంగల్ జిల్లా నుండి డాక్టర్ కూరపాటి రమేష్ సర్జన్ హాజరు కావడం జరిగింది. ఈ సదస్సు లో భాగంగా డా. రమేష్ గారు అంతర్జాతీయ వైద్యు లతో కలిసి తన అనుభవాలను పంచుకోవడం మరియు కోలో ప్రొక్టోలజీ లో భాగంగా నూతన ఒరవడి మరియు వైద్య విధివిధానాల గురించి మాట్లాడటం జరిగింది. కేరళ రాష్ట్రంలోని కొచ్చి లో జరిగిన ఈఅంతర్జాతీయ వైద్య సదస్సులో అనుభవజ్ఞులు అయినటువంటి జాతీయ అండ్ అంతర్జాతీయ వైద్యులు తమ యొక్క అనుభవాలను సదస్సులో పాల్గొన్న వైద్యులందరితో పంచుకోవడం జరిగింది.

54వ డివిజన్‌లో నాయిని పూజలు

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

వరంగల్ పశ్చిమ నియో జకవర్గం 54 వ డివిజన్ లో శ్రీ గణేష్ యువమిత్ర మండలి, హనుమాన్ నగర్-2 వారు ఏర్పాటు చేసిన గణపతి మండపంను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఏ పని మొదలు పెట్టిన ఎలాంటి విఘతాలు కలగకుండా చూడాలని, మీరు ప్రతి కార్యం ఈవినాయకుడి ఆశిస్సులతో విజయం చేకూరాలని, మీరు కోరుకున్న కోరికలన్నీ నెరవేర్చాలని, అందరు సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కే. ప్రదీప్, గుంటి స్వప్న, ఒబిసి డిపార్టుమెంటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వైస్ చైర్మన్ నల్ల సత్యనారాయణ, శ్రీ గణేష్ యువమిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ (యూ) పార్టీతో సంబంధం లేదు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అధికార పార్టీ కార్యాలయంలో ప్రగతిసింగారం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన గాదం సాయిలు, కూసం బుచ్చయ్య లకు ఎం సిపిఐ (యు) పార్టీతో ఎలాంటి సంబంధం లేదని, వారు పార్టీ సభ్యులే కాదని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఉస్మాన్, నాయకులు పెంట తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించుకోవడం హాస్యాస్పదమని అన్నారు.

మహంకాళి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని అమరధామం కు ఎదురుగా గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గణేష్ ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఉత్స వ కమిటీ సభ్యులు ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సంఘటితంతోనే హక్కుల సాధన

మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్‌ముదిరాజ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ముదిరాజల సంఘటితంతోనే హక్కుల సాధన సాధ్యమని ముదిరాజ్ ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఆదివారం మెపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భూమ భిక్షపతి ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెపా హసన్‌పర్తి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్‌ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. జాతి ఐక్యత, అభివృద్ధి కోసం ముదిరాజ్‌లు అందరూ సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సంఘాలకు, రాజకీయాలకు అతీతంగా ముదిరాజ్‌లు పని చేయాలన్నారు. రానున్న కాలంలో ముదిరాజ్‌ల రాజ్యం రావాలన్నారు. సమయం కూడా దగ్గరలోనే ఉందని ప్రస్తుతం ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం హలో ముదిరాజ్.. చలో పరకాల సింహ గర్జన.. కరపత్రం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు భూమ బిక్షపతి మాట్లాడుతూ హసన్‌పర్తిలో మెపా బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. అక్టోబర్ 1వ తేదీన నిర్వహించతలపెట్టిన హలో ముదిరాజ్ చలో పరకాల, ముదిరాజ్ సింహగర్జన ర్యాలిని జయప్రదం చేయలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా హసన్‌పర్తి మండల కమిటీకి ఎన్నికనైన సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేషం, కోశాధికారి పెద్దమ్మ కిశోర్, ఉపాధ్యక్షుడు బొల్ల నారాయణ, బొల్ల ఐలోని, రావుల సమ్మయ్య, పిట్టల రవీందర్, వెంగళ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు గుండ శ్రీధర్, మౌటం సుధాకర్, పెద్దమ్మ ప్రవీణ్, కలవేన కుమారస్వామి, తోపేల బిక్షపతి, కార్యవర్గ సభ్యులు నీలం రాకేష్, గుండా కిరణ్ కుమార్, చిత్తా కొమురయ్యలను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గౌరవ అధ్యక్షుడుగా శీలం సారయ్య, సలహాదారుగా గుండ సమ్మయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొత్తగట్టు కష్ణ స్వామి, గూళ్ల సత్తయ్య, సింగారపు రామ కష్ణ, రేగుల మొగిలి, గుండ్ర చంద్రశేఖర్, అల్లం వేణు మాధవ్ ముదిరాజ్, బోళ్ల సతీష్, ట్రాన్స్‌కోలతో పాటు హనుమకొండ జిల్లా కార్యదర్శి బండి సురేష్, బండి కోటేశ్వర్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు పోలు కోటేశ్వర్,హసన్‌పర్తి ముదిరాజ్ నాయకులు గుండా ప్రభాకర్, బొల్ల రమేష్, బండి రమేష్, హరీష్, కుమారస్వామి, పోషాలు, సాంబయ్య, రాజయ్య, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఎన్నికల ఉద్దేశ్యం

ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ భగవాన్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే మాక్ పోలింగ్ ఉద్దేశ్యమని ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ శివారు బావుపేట క్రాసురోడ్డు ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రక్రియను, పోలింగ్ బూతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో మాక్ ఎన్నికలు నిర్వహిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం పాఠశాలలో స్కూల్ పీపుల్ లీడర్, అసిస్టెంట్ స్కూల్ పిపుల్ లీడర్, హౌస్ లీడర్, అసిస్టెంట్ హౌస్ లీడర్, జూనియర్ అసిస్టెంట్ హౌస్ లీడర్ పదవులకు ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ ఉపసంహరణ, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా 7 పోలింగ్ బూతులను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి బూతుకు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ ఆఫీసర్‌గా 21 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహించగా ఎన్నికల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను ప్రకటించి వారికి ఎన్నిక పత్రాలను అందజేసి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరిరావు మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలనే ఉద్దేశ్యమే ఈ మాక్ ఎన్నికల నిర్వహణ అన్నారు. సమాజంలో పౌరులు ఓటు హక్కును వినియోగించుకొనేలా చేయడమే లక్ష్యమని వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని స్టేషన్‌ఘన్‌పూర్ వైద్య విభాగం టిపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోల్లేపల్లి కష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని కేశవనగర్ ఆమ్లెట్ గ్రామమైన పొందిరిపల్లిలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కాంగ్రె స్ పార్టీ అభిమాని తెలంగాణ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ, కేంద్ర రాష్ట్రాలలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ నియంత పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీయే రానున్న రోజుల్లో రాజ్యాధికారాన్ని దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీగా ముందుకు సాగేందుకు అనేక సంక్షేమ పథకాలను చేపట్టడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అట్టడుగు వర్గాల గడపగడపకు వెళ్లి వారి యొక్క యోగక్షేమాలను జూడో యాత్రల ద్వారా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మిగహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, రైతు భరోసా, వద్దులకు చేయూత అనే సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-జనగామ

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం జనగామ పట్టణంలో బీరప్ప గుడి సమీపంలోని మండపములో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనాలను వడ్డించారు. జనగామ నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో జీవించేలా గణపయ్య చల్లంగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, వైస్ చైర్మన్ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ టౌన్ షిప్‌లో గణపతి కళ్యాణోత్సవం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్ /లింగాలఘణపురం

లింగాలగణపురం మండలంలో నెల్లుట్ల గ్రామ పరిధిలో ఉన్న గణేష్ టౌన్ షిప్‌లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని గణపతి కళ్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి, నాయకులు కొయ్యడ రామచంద్రం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు వడ్డించారు. గణపతి కళ్యాణం ద్వారా ఏది అనుకున్న సిద్ధిస్తుందని, అందుకే సిద్ధి-బుద్ధి కళ్యాణం నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ జున్నూతుల సుధీర్ రెడ్డి, కుర్రెముల మోహన్ గౌడ్, రావుల ఉపేందర్ బాబు, కెవిఎల్ఎన్ రెడ్డి, చిట్ల తిరుమల రెడ్డి, కుర్రెముల లక్ష్మీనారాయణ గౌడ్, చిట్ల నరేష్ రెడ్డి, సరికొండ విజయభాస్కర్ రెడ్డి, వీరాంజనేయులు, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కట్ట రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రభుత్వం పని చేస్తోంది

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా
ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

అంబేద్కర్ స్ఫూర్తితో అంబేద్కర్ ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ,పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని,చిన్న రాష్ట్రాలు అభివృద్ధికి సోపానాలు అంబేద్కర్‌నేను ఈ రోజు, ఈ స్థాయిలో ఉండి మాట్లాడుతున్నానంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్ష అని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని, వడ్డీచర్ల గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ, డా.బి.ఆర్.అంబేద్కర్ యువజన కమిటీ, డా.బి.ఆర్.అంబేద్కర్ బహుజన కమిటీల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండి మాట్లాడుతున్నానంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్ష అని ఎమ్మెల్యే డా.రాజయ్య అన్నారు. చిన్న రాష్ట్రాలు అభివృద్ధి సోపానాలు అని ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినందున అంబేద్కర్ ఆలోచన విధానాన్ని సీఎం కేసీఆర్ స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన సౌలభ్యం కోసం-ప్రజల సౌకర్యార్థం కొత్త జిల్లాలు, కొత్త రెవిన్యూ డివిజన్లు, కొత్త మండలాలు మరియు కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి పరిపాలన వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కోటా బిల్లును ఇటీవలే పార్లమెంటు ఆమోదించిన విషయం మనందరికీ తెలుసు అని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి , సర్పంచ్ కడారి కృష్ణ , ఎంపీటీసీ గండి మంగమ్మ-యాదగిరి, ఉపసర్పంచ్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సీపీఎం జిల్లా నాయకులు శేఖర్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీవారి, విష్ణు, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు, మహిళా నాయకులు, కోలాటం కళాకారులు, దళిత సంఘాల నాయకులు, దళితులు గ్రామ ప్రజలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



బాలలందరూ పోతనలుగా తయారవ్వాలి : పెద్ది వెంకటయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

నేటి బాలలు పోతన స్ఫూర్తితో పోతనలుగా తయారవ్వాలని కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ సహాయ సంచాలకులు పెద్ది వెంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల బమ్మెర ఉన్నత పాఠశాలలో సోమనాథ కళా పీఠం, శ్రీ పోతన సాహిత్య కళావేదిక, శ్రీ వాల్మీకి సోమన, పోతన, వేమన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ రావు అధ్యక్షతనభాగవత ఉద్భవ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ భాగవత ఉద్భవ దినం సందర్భంగా మహాభాగవత గ్రంథకర్త బమ్మెర పోతన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, వాల్మీకి, సోమన్న, పోతన్న, వేమన్న సాహిత్య వేదిక అధ్యక్షులు వేముల వేమన, చరణ్ సాయిదాస్, పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు బుజేందర్, కళాపీఠం సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, కోశాధికారి లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ రాపాక విజయ్,నీడిగొండ అర్చకులు గోపాలకష్ణ, బొమ్మెర పోతన విగ్రహ ప్రధాత కొత్తోజు నాగచారి, దేవసాని నగేష్, సాహిత్య అభిమాని సోమ అశోక్ బాబు, విద్య కమిటీ చైర్మన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మైక్ సెట్ (సౌండ్ సిస్టమ్) బహుకరణ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద మైక్ సెట్ (సౌండ్ సిస్టమ్) బహూకరించాలని బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సోమసుందర్‌ను కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మైక్‌సెట్ సౌండ్ బాక్స్‌లు ఆదివారం ఆదర్శ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు ఏల సోమసుందర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు నాతి శ్రీను, అంబాల యాకన్న, నడిదే రాజు, పలుసం వెంకటేష్, కారుపోతుల వెంకటేష్, ఆకుల సంతోష్, నాతి రాజు, బేతి ప్రశాంత్, నీరటి క్రాంతి, పందెనబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

సమైక్యత స్ఫూర్తి అలవర్చుకోవాలి : సీఐ

నవతెలంగాణ-లింగాలఘనపురం

యువతలో సమైక్యత స్ఫూర్తి అలవర్చుకోడానికే గణపతి నవరాత్రులు, సమాజ అసమానతల రూపుమాపడనికే గణేష్ మండపాల ఏర్పాటు శాంతియుతంగా నిమ్మజన కార్యక్రమాలకు ఏర్పాటు చేసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలం నెల్లుట్ల గ్రామంలో రాత్రి కుమ్మరి వాడ జ్యోతి యూత్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎస్సై భోగ ప్రవీణ్, గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో హాజరై వడ్డించారు. ఈ కార్యక్రమంలో బారాస గ్రామ శాఖ అధ్యక్షులు మోతె వీరస్వామి, సీనియర్ నాయకులు కొత్తకొండ గోవర్దన్, జేగ్గం ఆనంద్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బత్తిని అశోక్, కాటం రాజశేకర్ కొయ్యడ రామచంద్రం, బీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, భారాస యువ నాయకులు కొత్తకొండ గంగాధర్, గుర్రం సందీప్, ఏనగందుల నరేష్, ఓరుగంటి రాజు, జ్యోతి యూత్ కమిటీ సభ్యులు దామెర ప్రభాకర్, ఎదునూరి నరేష్, దామెర నాగరాజు, ఓరుగంటి నాగరాజు, దశరథ, దామెర మహేష్, దామెర సాయిరాం, కరుణాకర్, దికొంద యాదగిరి, దికొండ కరుణాకర్, ధికొండ కార్తిక్, దామెర సూర్యం మాచెర్ల రాజేంద్ర, దామెర భాస్కర్ పాల్గొన్నారు.

భూమి పూజకు మంత్రి ఎరబ్రెల్లికి ఆహ్వానం

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఆదివారం పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య ఆధ్వర్యంలో శ్రీ పోతన పద్మశాలి సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య మాట్లాడుతూ శ్రీ సోమనాథ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్ భవన నిర్మాణం కోసం భూమి పూజకు రావాలని మంత్రి ఎర్రబెల్లిని ఆహ్వానించామని తెలిపారు. స్పందించిన మంత్రి భూమి పూజ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు. పద్మశాలీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారని, పద్మశాలి లందరూ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల మాజీ అధ్యక్షులు దేవసాని కృపాకర్, కోశాధికారి కూరపాటి సుదర్శన్, మాజీ సర్పంచులు పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్యతో పాటు వివిధ గ్రామాల పద్మశాలి సంఘం అధ్యక్షులు బాధ్యులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని చిన్నమాదుర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ నాయకులు బస్వ మల్లేష్, వంగ అర్జున్, జోగేశ్వర్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి ప్రోగ్రాం

నవతెలంగాణ-నర్మెట్ట



గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏడిఆర్డిఏ నూర్దిన్ అన్నారు. నర్మెట్ట గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం శ్రమదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రవి, సీసీలు కవిత, యాదగిరి, కుమార్, కనకరాజు, ఎంపీవో అరవింద్ చౌదరి, సెక్రటరీలు శ్రీధర్, గిరి, వార్డు మెంబర్లు పొన్నం బాలకృష్ణ, మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు,

తొర్ర సత్యం సేవలు మరువలేనివి

మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జిల్లాలో సీపీఐ పార్టీ నిర్మాణంలో ఎంతో కృషిచేసి, ఎనలేని సేవలు చేసిన తొర్ర సత్యం సేవలు మరువలేని జ్ఞాపకాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సి హెచ్. రాజారెడ్డి అన్నారు. తొర్ర సత్యం ప్రథమ వర్ధంతి సభ ఆదివారం జనగామ సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య అధ్యక్షతన జరుగగా రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనగామలో వ్యవసాయ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ హమాల్ యూనియన్ స్థాపించి వారికి ఎన్నో సౌకర్యాలు కల్పించడంతో పాటు డ్రెస్సులు ఇప్పించడం, కూలి రేట్లు పెంచడం కొరకు అనేక ఉద్యమాలు పోరాటం చేశారన్నారు.అలాగే జనగామ జిల్లాలో సీపీఐ పార్టీని నిర్మాణం చేయడం కోసం అనేక రకాలుగా తన వంతు పాత్రను పోషించి జనగామ పట్టణం, మండలాలలో పార్టీ కోసం కృషి చేశారన్నారు.పార్టీ నియోజకవర్గ కార్యదర్శిగా, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శిగా, బాధ్యతలు నిర్వహించారని అన్నారు. ట్రేడ్ యూనియన్ రంగంలో ఏఐటియూసి రాష్ట్ర కమిటీ సభ్యునిగా, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నో బాధ్యతలు నిర్వహించారని, పార్టీ విస్తరిస్తున్న సమయంలో మరింత సేవలు చేయవలసిన సత్యం అనారోగ్యంతో మరణించడం జనగామ జిల్లా సీపీఐ పార్టీ ఉద్యమ నిర్మాణానికి ఎంతో నష్టం జరిగిందని పేర్కొన్నారు. నేటి తరం సత్యం కార్మిక వర్గానికి పార్టీ కోసం చేసిన కృషిని పట్టుదలను చూసి నేర్చుకోవాలని రాజా రెడ్డి అన్నారు. సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్దన్, సీపీఐ పట్టణ నాయకులు మోటే శ్రీశైలం,ఎండ్రు వైకుంఠం,సత్యం కుటుంబ సభ్యులు చక్రాల రామాంజనేయులు, తొర్ర లలిత, కూతుర్లు అక్క అలాగే హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత తొర్ర సత్యం స్థూపం దగ్గర జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా నాయకులు పూలమాలలు వేసి జండా ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు.





బీరప్ప గుడికి లక్ష రూపాయల విరాళం

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడి నిర్మాణం కోసం బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పెద్ది రాజిరెడ్డి తనవంతుగా లక్ష రూపాయలు విరాళంగా కుర్మ సంఘం కుల నాయకులకు అందజేశారు. అనంతరం కుర్మ సంఘం నాయకులు రాజిరెడ్డిని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చు పహాడ్ ఉప సర్పంచ్ కొంపల్లి రాజు, వార్డు సభ్యులు వెలుపుల రాజు, కాసు కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వస్పరి రాజు, మండల నాయకులు గుండేటి రాజశేఖర్, విద్యా కమిటీ చైర్మన్ భైరగోని రాజుగౌడ్,సీనియర్ నాయకులు సూర్య దేవరాజు,నాగపురి రాజు, బొట్టు నాగేష్, కురుమ సంఘం పెద్దమనుషులు కాసు మల్లయ్య, అబ్బయ్య, ఐలయ్య, రాజయ్య, కాసు పరశురాములు, కనకయ్య, కనకరాజు, వెంకటేష్, మేక బుచ్చి రాజు, కాసు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రిలిమ్స్ పరీక్ష రద్దు ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ నిర్లక్షమే

నిరుద్యోగులకు నష్టపరిహారం అందించాలి
తక్షణమే కమీషన్ ప్రక్షాళన చేయాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం డిమాండ్

నవతెలంగాణ-జఫర్‌గడ్

మరోసారి తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడానికి ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ నిర్లక్షమే నిదర్శనం అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం పాల్గొని మాట్లాడుతూ ఒక్కసారి పేపర్ లీకేజీ వల్ల ఈ రాష్ట్రంలో రెండవ సారీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి వచ్చింది. మళ్ళీ నిర్వహించిన పరీక్షలో కూడా అదనంగా ఓఎంఆర్ షిట్స్ వచ్చాయని అభ్యర్థులు హైకోర్టుకు వెళ్ళారు. పేపర్ లీకేజీ తర్వాత కూడా ప్రభుత్వం, బోర్డు తగిన జాగ్రత్తలు తీసుకోలేదు.మళ్ళీ పరీక్ష పై అనుమానాలు వ్యక్తం అయినా వాటి గురించి చైర్మన్ కూడా స్పష్టంగా ప్రకటించలేదు. మళ్ళీ ఈ కమీషన్ నిరుద్యోగులకు భరోసా కల్పించేలా పరీక్ష నిర్వహించలేదు. ఈ పదేళ్ల కాలంలో వచ్చిన ఒకే ఒక్క గ్రూపు-1 నోటిఫికేషన్ఇది. మళ్ళీ మళ్ళీ పరీక్ష రద్దు అయ్యిందని ఎంతోకాలం వెచ్చించి, కోచింగ్ సెంటర్లు, హస్టల్స్ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వయస్సు రీత్యా కూడా ఇదే చివరి. నోటిఫికేషన్ అని భాధపడుతున్న అభ్యర్థులు ఎందరో ఉన్నారు. వారీకి ప్రభుత్వం ఈ పరీక్ష నిర్వహాణలో ఎలాంటి భరోసా ఇవ్వలేదు. అందుకే ముమ్మాటికి ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం, తక్షణమే విశ్వాసం కోల్పోయిన బోర్డ్ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని భర్తరఫ్ చేయాలి, ప్రస్తుతం కేసులో ఉన్న వారిని విధులు నుండి పూర్తిగా తొలగించాలి, భవిష్యత్ నిర్వహించే పరీక్షలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలిచ 30 లక్షల నిరుద్యోగులకు ప్రభుత్వం టీఎస్పీఎస్సీ పై.నమ్మకం కల్గించేలా బోర్డు ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అభ్యర్థులు నష్టపోయిన సమయం, ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని లక్ష రుపాయాలు నష్టపరిహారం ఇవ్వాలి. గతంలో విద్యార్థులు, నిరుద్యోగులు డిమాండ్ చేసినట్లుగా ప్రభుత్వం కమిషన్ మార్చి పరీక్షలు నిర్వహించి ఉంటే ఇలాంటి పరిస్థితి మారే అవకాశం ఉంటుంది. నియామకాలు ప్రభుత్వం తక్షణమే పారదర్శకంగా జరపాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యకాన్న, మండల కార్యదర్శి సిరికొండ అర్జున్, నాయకులు పవన్, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ పార్టీదే మళ్లీ అధికారం

డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

రాష్ట్రంలో, పాలకుర్తి నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపడుతుందని ఉమ్మడి వరంగల్ డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం గిర్ని తండా మైదానం చెరువు తండా, రామేశ్వరం రామవరం అఖ్యాతండ, గుములవాండ తండాల్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అని, పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు కార్యకర్తలు గ్రామాలు సైనికుల్లా పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రామోజీ మండల ఇన్చార్జి భాను కిరణ్, మార్కెట్ చైర్మన్ రాము, సమితి మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ జ్యోతి, సర్పంచుల పోరం అధ్యక్షుడు మధుసూదన్, పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్‌ల కోసం మహిళల ధర్నా

కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వకపోవడంతో ఆందోళన
బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల క్లస్టర్ పరిధి లోని రైతు వేదికలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో బొమ్మకల్లు గ్రామానికి చెందిన మహిళలు ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఆదివారం శిక్షణ తీసుకున్న వారికి మంత్రి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మిషన్లు పంపిణీ చేశారు. కానీ వారిలో కొంత మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ చెందిన వారు ఉండడంతో గ్రామ సర్పంచ్ భర్త బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటేనే మిషన్లు ఇస్తామని కరాఖండిగా చెప్పడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. సర్పంచ్ భర్త వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడడంతో మనస్తాపం చెందారు. ఆ మహిళలు ఆదివారం రోడ్డెక్కి వెంటనే తమకు మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శిక్షణ పేరుతో బీఆర్ఎస్ నాయకులు చేపడుతున్న రాజకీయం సరికాదన్నారు.

బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి...

మండలంలో బీఆర్ఎస్ నాయకులు బెదిరింపు రాజకీయాలు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్ అన్నారు. గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బొమ్మకల్లు గ్రామంలో సర్పంచ్ భర్త వ్యవహరిస్తున్న తీరు శోచణీయం అన్నారు. ఉచిత కుట్టు శిక్షణ శిబిరంలో నాయకులు రాజకీయ జోక్యం చేసుకోవడం తగదన్నారు. కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. దీనిని జీర్ణించుకోలేకనే గ్రామాల్లో నాయకులు ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, ధరావత్ మోతీరామ్, ధరావత్ శంకర్,రంగు అశోక్, బీసు నాగరాజు, పొడిశెట్టి మధు, వీరయ్య, మల్లయ్య రవి, యాదగిరి, సంపత్, రామయ్య, బాలు, జంపయ్య, సారయ్య, నిమ్మల బిక్షం, ఎస్కే అన్వర్, రామ్మూర్తి, నిమ్మల స్రావిక, బీసు సునీత, ఎస్కే సలీమ, బీసు భద్రమ్మ, మడిపెద్ది మల్లమ్మ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని అఖ్యాతండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాబు నాయక్, కడగుట్ట తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త ధారావత్ నరేష్ తల్లి విజయ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య ,పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, డైరెక్టర్ శ్రీనివాస్, కలీం అంజయ్య, వెంకన్న, ఉప్పలయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనరసింహా రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామీణ ప్రాంతాల్లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని బొమ్మకల్లు సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనసింహారెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా లంచ్ బాక్స్‌లు అందజేశారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డెబోయిన గంగాధర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి కూలీలకు, యువతి యువకులకు, మహిళలకు ఎర్రబెల్లి చారిటబుల్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అన్నారు. మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పసులేటి వెంకట్రామయ్య, ఉప సర్పంచ్ గిరగాని ఐలయ్య, మాజీ సర్పంచ్ దంతాలపల్లి సాయిలు, గ్రామ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి నగేష్, నాయకులు గిరగాని రవి, ఎరసాని సమ్మయ్య, ఎరసాని రాంమూర్తి, సోమేశ్వర్, పాడిశెట్టి సైదులు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ రవినాయక్

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలోని పలు కేంద్రాలలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తండ ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ గూగులోత్ రవి నాయక్ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రారంభించారు. వారి వెంట ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, మాజీ ఎంపీపీ గూగులోతు వెంకన్న, గ్రామ సర్పంచ్ గూగులోత్ లక్ష్మి లక్పతి, పిఏసిఎస్ డైరెక్టర్ బాలకిషన్, తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట గ్రామంలో గ్రామానికి చెందిన ముడికే కొమురయ్య (78) గుండెపోటుతో మరణించారు. ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ రజియా (42)ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కమలాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొమరయ్య ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో కుల, మత భేదాలు లేకుండా ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కళ్యాణం మురళి, వార్డు సభ్యులు కన్నెబోయిన అంజయ్య, కన్నబోయిన కుమార్, ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, గ్రామస్తులు నక్కల తిరుపతి, కన్నెబోయిన సత్తయ్య, కన్నె బోయిన రామకృష్ణ, పులి ఉపేందర్, ఏసర్ల అంజయ్య, ఎండి అలీము ద్దీన్, ఎండి రజాక్, గోపగోని శ్రీధర్, గోపగోని యాదగిరి, గోపగోని రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
1
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి : నర్సింగరావు

నవతెలంగాణ-తొర్రూరు

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తొర్రూర్ మండల పెన్షనర్ సంఘ ప్రధాన కార్యదర్శి నర్సింగరావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య వైఖరినీ ఖండించారు. ప్రతి నెల మొదటి తారీకుననే పెన్షనర్ల ఖాతాలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం వాయిదాలను వెంటనే విడుదల చేయాలని, వేతన సవరణ సంఘాన్ని త్వరితగతిన ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ప్రకటించాలని, ఈ కుబేర్‌లో ఉన్న అన్ని బిల్లులను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రెండో పిఆర్‌సి ప్రకటించాలని, కార్పొరేట్ ఆసుపత్రిలో నగదు రహిత ఈహెచ్‌ఎస్ వర్తింపజేయాలని, పెన్షన్ కమ్యూనికేషన్‌ను 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు కుదించి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాదయ్య, అంజయ్య, బైరి నర్సయ్య, పరిష, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారంగా రూ.లక్ష చెల్లించాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రూపు 1 పరీక్ష రద్దుతో అభ్యర్థులు ఆర్థికంగా, మానసికంగా చాలా నష్టం చెందారని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం కింద రూ.లక్ష రూపాయలు చెల్లించాలని అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు జీనుక శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతోనే స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ఎక్కడ నీళ్లు, నిధులు, నియామకాలు చేపట్టలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏ ఉద్యోగ పరీక్ష నిర్వహించిన పేపర్ లీక్ అవుతుందన్నారు. ఇప్పటికీ 17 ఉద్యోగ పరీక్ష పేపర్ లీక్ అయ్యాయని అన్నారు. నిరుద్యోగులు అప్పులు చేసి హైదరాబాద్ మహా నగరాలలో కోచింగ్ తీసుకొని పరీక్షలు రాసిన పరిస్థితి. పెళ్లిళ్లు చేసుకోకుండా వయసు పైబడుతున్న జాబ్ వస్తదనే ఆశతో తిండి తిప్పలు మానేసి దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించాలని, నిరుద్యోగ భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంగన్వాడీల డిమాండ్‌లను ప్రభుత్వం అంగీకరించాలి

నవతెలంగాణ-కురవి

అంగన్వాడీల న్యాయ పరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె న్యాయపరమైనదేనని తెలంగాణ జనసమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కురవి మండల కేంద్రంలో 14 రోజులుగా చేపడుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెకు ఆదివారం కోదండరాం ముఖ్యఅతిథిగా పాల్గొని సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల్లో ఇప్పటి వరకు సాధించుకున్న వేతనాలన్ని కొట్లాడి, పోరాడి తెచ్చుకున్నవేనని, ఎవరు దయతలచి ఇచ్చినవి కావని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పోరాడి హక్కులను సాధించుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులర్‌గా ఉద్యోగం చేసినట్లయితే వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తీర్పునిచ్చినప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను తుంగలో తొక్కి వాటిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిర్ణయానికి వచ్చి సమస్యలపై చర్చించి నిర్దిష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను సాధించేవరకు పోరాడాలని, జన సమితి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, అంగన్వాడీ జిల్లా నాయకురాలు గుగులోత్ సరోజ, మంగమ్మ, తార, నాగేంద్ర, నిర్మల, మహాలక్ష్మి, కవిత, భారతి తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ : అంగన్వాడి ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని వారి డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని తొర్రూర్ సివిల్ కోర్టు బారు అసోసియేషన్ అధ్యక్షులు లాలు నాయక్ అన్నారు. ఆదివారం 14వరోజు సమ్మెలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర అంగన్వాడి టీచర్స్ అండ్ వేల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె జరిగింది. 15 రోజులైనా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. వారికి సంఘీభావాన్ని ప్రకటించి వారు పోరాటానికి మద్దతు తెలిపి రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల అంగన్వాడి పోరాటం జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ, ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలు జ్యోతి, కవిత, నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమా, తాళ్ల ఊకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ, మరిపెడ సెక్టార్ నాయకురాలు కళమ్మ, పుష్ప, తదితరులు ఉన్నారు.



మహబూబాబాద్ : అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న చలో కలెక్టరేట్ నిర్వహించాలని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీఐ కార్యాలయం వీర భవన్ నందు అంగన్వాడీలకు మద్దతుగా రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారధి రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విజయసారథి మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీలు సేవలు చేస్తున్నారని, వారి సేవలను గుర్తించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని అన్నారు. అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపట్టి నేటికీ 14 రోజులు గడుస్తున్న వారి సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గు చేటన్నారు. ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడీలకు రావాల్సిన బెనిఫిట్‌లు ఇస్తున్నారని, మంత్రి సత్యవతి రాథోడ్‌కి దేశంలో ఉన్న రాష్ట్రాలపై అవగాహన లేకపోవడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శమని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్‌లు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం 26న చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, ఐఎన్‌టియుసి నాయకులు రాము, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య, ఏఐటీయూసీ నాయకులు నర్రా శ్రావణ్, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎల్లారీశ్వరి, స్నేహ బిందు, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి,కెవిపిఎస్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శులు దుడ్డెల రామ్మూర్తి,వంకాయలపాటి చిరంజీవి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. సాయికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్, మంద శంకర్, సిఐటియు నాయకులు సమ్మెట రాజమౌళి, ఎర్రోజు పద్మ, సూర్య ప్రకాష్, సింహాద్రి, సిహెచ్ లక్ష్మీనరసమ్మ, యాకమ్మ,జలగంప్రవీణ్, చెరుకు రమేష్ పాల్గొన్నారు.



ఒక్కొక్కరికి ఒక యూనిట్ దళిత బంధు ఇవ్వాలి

సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఒక్కొక్కరికి ఒక యూనిట్ దళిత బంధు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విస్సంపల్లి గ్రామంలో ఇచ్చిన మాదిరిగానే ప్రతీ ఇంటికి ఒక యూనిట్ దళిత బంధు ఇవ్వాలన్నారు. ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే స్థానిక నాయకులు దళితులను మభ్యపెడుతూ సెకండ్ విడతలో ఒక యూనిట్‌కు పదిమందికి చొప్పున లిస్టులో పేరు నమోదు చేసుకున్నారని అన్నారు. అక్టోబర్ 12 నాటికే ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని కేవలం ప్రచార ఆర్భాటాల కోసమే తప్ప సెలక్షన్ లిస్ట్ పేరుతో కాలయాపన చేస్తూ దళిత బంధు స్కీం రాకుండా చేయడం పద్ధతి కాదన్నారు. వంద శాతం రెండో విడతలో నమోదు చేసుకున్న దళితులందరికీ దళిత బంధు స్కీం అందాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. భవిష్యత్తులో లబ్ధిదారులకు న్యాయం జరగకపోతే సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జక్కుల లింగయ్య, సురబోయిన లింగన్న, ఎల్లయ్య, కుర్ర నాగన్న, బొల్లు వీరన్న, మర్రి వెంకన్న, బొంగు వీరమల్లు, గునిగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి : పుల్లన్న

నవతెలంగాణ-కొత్తగూడ

దోపిడి పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల సబ్ డివిజన్ కమిటీ నాయకులు పుల్లన్న పిలుపు నిచ్చారు. ప్రతిఘటన ఉద్యమ పోరాట యోధులు ముక్తార్ పాష, శ్రీకాకుళం గిరిజన సాయుధ పోరాట యోధురాలు పైలా చంద్రక్కల మూడవ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుల్లన్న మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం వరంగల్ ఏజెన్సీ జిల్లాల్లో ప్రతిఘటన పోరాట పంథాను సజీవంగా నిర్మించడంలో ముక్తార్ పాషా ముఖ్యుడని అన్నారు. ముక్తార్ పాష త్యాగాలను భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. వీర శ్రీకాకుళం గిరిజన సాయుధ పోరాటంలో ఆదివాసి గిరిజన పేద ప్రజల కోసం పైలా చంద్రక్క అనేక ప్రజా ఉద్యమాలను అజ్ఞాతంలో ఉండి నడిపించిందన్నారు. సంవత్సరాల తరబడి జైలు జీవితాలను, రాజ్యం నిర్బంధాలను ఎదుర్కొని చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో నడిచారని కొనియాడారు. విప్లవ వీరుల త్యాగాల బాటలో నేలకొరిగిన ముక్తార్ పాషా, పైలా చంద్రకళ చిరకాలం ప్రజల గుండెల్లో సజీవంగానే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, యుగంధర్, గజ్జి సోమయ్య, దేవులపల్లి మంగన్న, పసునూరి రాజమల్లు, జిట్టబోయిన రామచంద్రు, రామ్ సింగ్, జమ్లా తదితరులు పాల్గొన్నారు.



కుల నిర్మూలన కోసం ఉద్యమిద్దాం : వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత దేశంలో ఉన్న కుల వ్యవస్థ నిర్మూలనకై ఉద్యామి దామని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపు నిచ్చారు. జ్యోతారావు భాపూలే స్థాపించి సత్య సోదాక్ 150 వ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా కుల నిర్మూలన అచరణత్మక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహత్మా జ్యోతిరావు భాపూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి మండల వెంకన్న మాట్లాడుతూ నాడు సనాతన సంప్రదాయ పేరుతో సతీ సహగమనం లాంటి వాటికి వ్యతిరేకంగా కుల వ్యవస్థ, అంటరాని తనంకు వ్యతిరేకంగా పూలే తన భర్య ద్వారా అందరకి విధ్యను అదించాలని చైతన్య వంతమైన కార్యక్రమాలు నిర్వహించిడంతో పాటు కుల నిర్మూలన కోసం సత్యసమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి చైతన్య పరచడం జరిగిందన్నారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళిత, గిరిజన మైనారిటిపై దాడులు అత్యచారాలు, హత్యలు పేరిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా పూలే స్ఫూర్తిలో హిందుత్వ దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న, సబ్ డివిజన్ కార్యదర్శ ఎస్కె బాబన్న, పార్టీ డివిజన్ నాయకులు సామా పాపయ్య, పట్టణ కార్యదర్శి తెలబోయిన లక్ష్మయ్య, పట్టణ నాయకులు కుక్కమూడి యాకయ్య, తెలబోయిన కృష్ణ, బానోత్ భీమ, వేణు, ఉపేందర్, కళ్యాణి, శారద తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ డాక్టర్ దంపతులపై దాడి..?

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామంలో ఆర్‌ఎంపీ డాక్టర్ కుమ్మరికుంట్ల వెంకన్న, అతని భార్య సీతలపై కొందరు వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ వివాదంలో అన్యాయంగా దాడి చేసి గాయపరిచినట్లు వారు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ బాల్ని ధర్మారం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిదని గతంలో ఒకసారి ట్రాన్స్ఫార్మర్ కాలిపోగా ఆనాడు నేను బాగు చేయించాను. ఇప్పుడు మీరే బాగు చేయించండని మా వాటా డబ్బులు ఏమైనా పడితే ఇస్తామంటు చెప్పున్న క్రమంలో తోటనాగమ్మ, తోట రాములు, తోటరాకేష్‌లు అనే ముగ్గురు కలిసి మాపై అక్రమంగా దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. నా భర్తను కొడుతుండగా నేను అడ్డు వెళ్లగా కర్రలు రాళ్లతో నాపై దాడి చేసి నా తల పగలగొట్టారని బాధితురాలు కుమ్మరికుంట్ల సీత తెలిపారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు కుమ్మరికుంట్ల సీత స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. ఆదివారం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచితంగా లంచ్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిరుపేద ప్రజలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్ గౌడ్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, బొల్లు ఉషయ్య, కేశబోయిన కుమారస్వామి, సుభాష్, కుమార్, సతీష్, హనుమంత్, యాకన్న, సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని వెల్లికట్టే గ్రామంలో అభివృద్ధి పనులను స్థానిక సర్పంచ్ పోసాని పుష్పలీల 10 లక్షల రూపాయలతో పెద్దమ్మ తల్లి గుడి ఆవరణలో సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి గుడిలో సీసీ రోడ్డు కావాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరగా వెంటనే పనులు ప్రారంభించాలని తెలుపడంతో ఆదివారం రోడ్డును ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, మాజీ సర్పంచ్ కోమాండ్ల దామోదర్ రావు,ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు తక్కల్లపెల్లి దేవేందర్ రావు, సొసైటీ చైర్మన్ కొమ్ము సోమయ్య, కుల పెద్ద కొమ్ము రాములు, వార్డు సభ్యులు పబ్బాల రాము, ముఖ్య నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కోమాండ్ల లింగారావు, దీకొండ రాంబాబు, కొమ్ము రాములు, కొమ్ము యాకయ్య, అనపురం వెంకన్న, దీకొండ బాలకృష్ణ,కొమ్ము మల్లయ్య, కొమ్ము అశోక్, కొమ్ము వినయ్, కొమ్ము కుమారస్వామి, కొమ్ము ఎల్లయ్య, వెంకన్న, సోమయ్య, కనుకుట్ల కుమార్, యువకులు అనిల్, భరత్, శేఖర్, వెంకటేష్ ముదిరాజు కులస్థులు పాల్గొన్నారు.

150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సత్యశోధక్ సమాజ్ సంస్థ

నవతెలంగాణ-బయ్యారం



మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ సంస్థ ఏర్పాటు నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం వివిధ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత, అణగారిన మహిళల యొక్క హక్కులు కాపాడుకోవడం కోసం వారికి చదువు ఎంతో అవసరమని భావించి అందరికీ సమాన హక్కులు ఉండాలని, మనుషులందరూ సమానమే అని మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసినటువంటి సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జన సభ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని భాస్కర్, ప్రముఖ కవి సాకీ, బీసీ జనసభ జిల్లా అధ్యక్షులు చల్లా గోవర్ధన్, సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్, తుడుం రాజేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, కృష్ణ, బీసీ నాయకులు రామగిరి మహేష్, సతీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని దామరవంచ గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ దారం ఎల్లయ్య, భూక్య దేవా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీని వదిలి 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. దారం ప్రశాంత్, అల్లం ప్రవీణ్, ఉకేమునీల్, బాదావత్ మోహన్, లాకావత్ రవి, బానోత్ వెంకటేష్, బానోత్ వెంకన్న, బానోత్ వస్త్రం, బానోత్ మంగీలాల్ పార్టీలోకి ఆహ్వానించినట్లు మండల పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి తెలిపారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

2018లో రూ. 25 లక్షలతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే - నేటికీ మొదలుకాని పనులు

ఇబ్బందులు పడుతున్న పశుపోషకులు





నవతెలంగాణ-నర్సింహులపేట

పశు సంపద పెంచడానికి, పశువులకు గ్రామాల్లోనే వైద్యం అందించడానికి నిర్మించిన పశు వైద్యశాలలు అభివృద్ధికి నోచుకోని దుస్థితి నెలకొంది. ఇందుకు నర్సింహులపేట మండల కేంద్రంలోని శిథిలావస్థకు చేరి, సుమారు 30 ఏండ్ల కిందట నిర్మించిన పశువైద్యశాలే నిదర్శనం. పశు వైద్యశాల ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదపుటంచుల్లో ఉంది. మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలకు వైద్యం అందించే ప్రధాన కేంద్రం కూడా ఇదే. ఈ ఆసుపత్రిలో ఒక డాక్టర్, సిబ్బంది పని చేస్తున్నారు. 15 వేల ఆవులు,ఎద్దులు, 6 వేల బర్రెలు, 10వేల గొర్రెలు, మేకలకు ఈ వైద్యశాల నుండి వైద్యం అందించాల్సి ఉంది. గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలమై పోవడంతో ఆసుపత్రికి వచ్చిన పశుపోషకులపై పెచ్చులు ఊడి పడి గాయాలపాలైన సంఘటన ఉంది. ప్రాధాన్యత కలిగిన వైద్యాశాలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2018 జులై 24న రూ. 25 లక్షలతో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నూతన పశు వైద్యశాలను మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనక భాగంలో శంకుస్థాపన చేశారు. ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు పనులు కాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో భయంగా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. పశు సంపదకు నిలయంగా విరజిల్లె మండలంలో సరైన పశు వైద్యశాల లేక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలికంగా పశు వైద్యశాలను పాత గ్రామపంచాయతీకి మార్చిన, ఆ భవనం శిథిల వ్యవస్థలో పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఇప్పటికైనా ఆధునిక హంగులతో వైద్య పరికరాలతో నూతన పశు వైద్యశాల భవనానికి పనులు ప్రారంభించాలని పశుపోషకులు కోరుతున్నారు.

అందుబాటులో ఉంచాలి : మందుల యాకూబ్, కేవీపీఎస్



పశువులకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచాలి. పశు వైద్యశాలకు వచ్చే పశు పోషకులకు, పశువులకు ఇబ్బందులు కంగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి. గ్రామీణ స్థాయిలో ఉండే రైతాంగం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి శిథిలావస్థకు చేరడంతో నూతనపశు వైద్యశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నూతన పశువైద్య శాల నిర్మించాలి : పశు వైద్యాధికారి, సౌమ్య



ప్రతి రోజు వైద్యశాలకు వచ్చే పశువులకు వైద్య సేవలందిస్తున్నాం. నాటి నుంచి నేటి వరకు భవనం నుండి పెచ్చులు ఊడిపడుతున్నాయి. బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నాం. ఎప్పుడు ఎంజరుగుతుందో తెలియని భయంతో ఉన్నాము. భయం భయంగా విధులు నిర్వహించాల్సి వస్తుంది. ఈ విషయమై ఉన్న తాధికారులు వెంటనే నూతన పశువైద్యశాలను నిర్మించాలని కోరుతున్నాం.

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

వ్యాకాస జిల్లా నాయకులు కుర్ర మహేష్

నవతెలంగాణ-మహబూబాబాద్



వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమగ్ర శాసన చట్టాన్ని తీసుకురావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ మండల కమిటీ సమావేశం వాసం కృష్ణ అధ్యక్షతన పెరుమాండ్ల జగన్నాథం భవన్ జరిగింది. ఈ సమావేశంలో కుర్ర మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి వారి హక్కుల రక్షణకు చట్టం చేయాలని ప్రత్యేక అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాలలో రిజిస్టర్ ద్వారా వ్యవసాయ కార్మికుల పేర్లను నమోదు చేసి గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని కోరారు. కనీస వేతనం 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టాన్ని జీవో సవరించడానికి టిఆర్ఎస్,బిజెపి ప్రభుత్వం పాటు పడలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల కోసం ప్రతి గ్రామంలో ఇళ్ల స్థలాల కొనుగోలు చేసి నేటికీ పంపిణీ చేయలేదని అర్హులైన వ్యవసాయ కార్మికులకు పంపిణీ చేసి, ఐదు లక్షల రూపాయలతో వారికి డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అవుతాపురం ప్రజలు ప్రలోభాలకు లొంగరు

కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర



అవుతాపురం ప్రజలు చైతన్య వంతులని, బీఆర్ఎస్ ప్రలోభాలకు లొంగరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తులను ప్రలోభాలకు గురి చేస్తూ మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఓటు హక్కు లేని యువకులకు కండువాలు కప్పుకుని బీఆర్ఎస్‌లోకి చేరికలు అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా పాలకుర్తిలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, పట్టణ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, కరుణాకర్, మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు దంతాలపల్లి రవి, బండారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



విప్లవోద్యమ అగ్రనేత పాషాకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు, భారత కార్మిక సంఘాల సమాఖ్య, అఖిల భారత ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషా నిర్వహించిన పోరాటాలు విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా ఉంటాయని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. పాషా మూడో వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలంలోని అల్లిగూడెంలో జరిగిన సంస్మరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాష జీవితం కార్మిక కర్షక పోరాటాలతో మమేకమై సాగిందని, నాలుగు దశాబ్దాల ఆయన విప్లవోద్యమాల చరిత్ర ఎంతో ఘనమైనదని అన్నారు. ముక్తార్ పాషా స్మారక స్థూపం వద్ద పార్టీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ జండా ఆవిష్కరించిన అనంతరం మేకపోతుల నాగేశ్వరరావు అధ్యక్షతన పాషా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో సాధినేని మాట్లాడుతూ పీడిత తాడిత ప్రజల కోసం గోదావరి లోయ ప్రాంతంలో గొప్ప ప్రతిఘటన పోరాటం జరిగిందని, 11 లక్షల ఎకరాల ఫారెస్ట్ భూములను ఈ పోరాటాల ద్వారా ప్రజలు స్వాధీనం చేసుకున్నారని, భూమి, భుక్తి, విముక్తి ధ్యేయంగా సాగిన ఈ ప్రతిఘటనా పోరాటంలో ఎందరో రక్త తర్పణలు చేశారన్నారు. పాషా మరణం ఈ ప్రాంత విప్లవోద్యమానికి, ప్రజానీకానికి తీరని లోటన్నారు.పాష చూపిన బాటలో పురోగమించటం ద్వారానే దేశంలోని పీడిత ప్రజల విముక్తి సాధ్యమవుతుందని, ప్రతిఘటన పోరాటాల నిర్మాణమే పాషాకు అర్పించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ నాయకులు మోకాళ్ళ మురళీకష్ణ, సనప పొమ్మయ్య, మాదంశెట్టి నాగేశ్వరరావు, బానోతు నరసింహ, సర్పంచ్ చింత సుభద్ర, పూనెం లింగన్న, పాయం సమన్న, గంగారపు భిక్షం, తొగరు కొమరయ్య, ఏపూరి వీరభద్రం, బోనగిరి మధు, అరెం కోటమ్మ, కుక్కమూడి జనార్ధన్, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శ

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తిలో ఇటీవల మరణించిన కోక్కుల రమేష్ కుటుంబానికి 75 కేజీల బియ్యాన్ని అందజేసిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్ని విధాలుగా ఆదుకుంటామని తమ కుమారుడు అయిన కోక్కల్లా విజయ్‌తో చరవాణిలో మాట్లాడారు. అనంతరం ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, సర్పంచ్ దార రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, గాడుదుల రాజన్న, బోళ్ల కొమురయ్య, వప్పుల యాకన్న, పవన్, కృష్ణ, జంపన్న భరత్,రాజేష్, శ్రీకాంత్, సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శఇంచారు.

హేమాచలంలో సందర్శకుల సందడి

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని శ్రీ మల్లూరు హేమాచల క్షేత్రం సందర్శకుల సందడితో కళకళలాడింది. ఆదివారం సెలవు దినం కావడం రెండు తెలుగు రాష్ట్రాల నుండి యాత్రికులు, అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఆలయానికి వచ్చిన భక్తులు, చింతామణి, ఎద్దు ముక్కు జలపాతాల వద్ద సేద తీరుతూ సందడి చేశారు.

మత్తడి పడుతున్న ఘనపసముద్రం చెరువు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మత్తడి పడుతోంది. గతంలో కురిసిన భారీ వర్షాలతో పలు గ్రామాలు నీట మునగగా గణపసముద్రం చెరువు 6 ఫీట్ల ఎత్తుతో మత్తడి పడింది పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో మరోసారి మత్తడి పడింది. ప్రస్తుతం రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో మూడు ఫీట్ల ఎత్తుతో మత్తడి పడుతోంది. అదేవిధంగా మోరంచ వాగు ఉప్పొంగి పొర్లుతోంది. అవతలి గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి.



నిరుద్యోగులకు రూ.లక్ష నష్టపరిహారం అందించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గ్రూపు-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడం రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనమని, నిరుద్యోగులకు రూ.లక్ష నష్టపరిహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ తప్పిదాలు జరుగుతున్నాయన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఒకసారి పేపర్ లీకేజీ వల్ల రాష్ట్రంలో రెండవ సారీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మళ్ళీ నిర్వహించిన పరీక్షలో ఓఎంఆర్ షీట్స్‌పై అభ్యర్థి హల్ టికెట్ నెంబర్ వేయకుండా బయోమెట్రిక్ తీసుకోకుండా పరీక్షలు నిర్వహించారని, దీంతో అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారని అన్నారు. ఫలితంగా మళ్లీ రద్దు చేశారని అన్నారు. టి ఎస్ పి ఎస్ సి వైఫల్యం కారణంగా అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న చైర్మన్‌ని, సభ్యులను తొలగించి, కొత్త ఛైర్మన్,సభ్యులను నియమించాలని కోరారు.నష్టపోయిన అభ్యర్థులకు లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.భవిష్యత్ లో నిర్వహించే పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎస్సీ బాయ్స్ ఎస్ ఎం హెచ్ హాస్టల్ కమిటీ సభ్యులు కష్ణ సందీప్, స్వామి, రంజిత్, మధుకర్, రాజ శేఖర్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఏరియా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్‌లో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఏరియా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొల్ల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని అన్నారు. జిల్లా అధ్యక్షులుగా భూక్యా గణేష్, జిల్లా, డివిజన్ జెనరల్ సెక్రెటరీగా బానోతు శంకర్‌ను, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గిరిజన సింగరేణి సంఘం తరపున నూతన కమిటీని ఎన్నుకున్న గిరిజన కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటామని నూతన కమిటీ సభ్యులు ప్రకటించారు.



వన్యప్రాణులను చంపితే చర్యలు : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యుత్తు తీగలు అమర్చి వన్యప్రాణులను చంపితే చర్యలు తప్పవని పసర ఎస్సై షేక్ మస్తాన్ అన్నారు. ఆదివారం కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా చల్వాయి, బుస్సాపూర్ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజల తో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎస్సై మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పంట రక్షణ కోసం కరెంట్ తీగలు అమర్చొద్దని అన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ నేంలు, సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు సింగం శ్రీలత, వీసం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక వాహన తనిఖీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా మహాదేవపూర్ మండల పరిధి బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలోఆదివారం సిబ్బంది ధనుంజయ్ విక్రాంత్, సీఆర్‌పీఎఫ్ ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. వాహన ధ్రువీకరణ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించారు. సరిగా లేనివారికి జరిమానాలు విధించారు. అలాగే అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు.

లయన్స్ క్లబ్... దోమతెరలు పంపిణీ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని రాయబంధం, చింతలపాడు, సంద్రగూడెం, కొమరంభీమ్‌నగర్‌లో గొత్తికోయలు విషజ్వరాల భారీన పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఏటూరునాగారం సీఐ మండల రాజు హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నగరాలకు చెందిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు తెలిపారు. స్పందించిన లయన్స్ క్లబ్ వారు ఆదివారం గొత్తికోయ ప్రాంతాల్లోకి వెళ్లి దోమతెరలు అందజేశారు. మరి కొంతమందికి ఏటూరు నాగారం పోలిస్ స్టేషన్‌లో దోమతెరలు అందించారు. ఈ సందర్భంగా వివేకానందపురం లయన్స్ క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు, వరంగల్‌కు చెందిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శరత్ బాబు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఆదివాసీలు విష జ్వరాల బారిన పడకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దని, డబ్బుల విషయంలో వారిని నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ ప్రసాద్ లయన్స్ క్లబ్ సభ్యులు వద్దిరాజు శ్రీకాంత్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లంపల్లి కొత్త మండలం గెజిట్ నోటిఫికేషన్ జారీ

మండలం ఏర్పాటుపై అభ్యంతరాలు, సూచనలుంటే 15 రోజుల్లోగా అందజేయాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో కొత్త మండలం మల్లంపల్లి ఏర్పాటుపై గెజిట్‌ను విడుదల చేసినట్టు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం తెలిపారు. జిల్లాలో మల్లంపల్లి మండలాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 331/ 2023, 23,09.2023 జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషల్లో విడుదల చేసినట్లు తెలిపారు. మండలం ఏర్పాటుపై ఏమైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఇంగ్లీషు, తెలుగు భాషల్లో లిఖిత పూర్వకంగా 15 రోజుల్లోగా నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. గెజిట్ నోటిఫికేషన్‌ను అన్ని జిల్లా కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రచురించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మమ్మద్ గౌస్‌పల్లిలో సంబరాలు...

మల్లంపల్లిని మండలంగా ప్రకటించినదుకు మహ్మద్ గౌస్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం పాలేపు శ్రీనివాస్ ఆదేశానుసరం సూరవు యువరాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ





కార్యక్రమంలో ఎంపీటీసీ జన్నారపు శ్రీను, ఉపాధ్యక్షులు గాయం రమేష్‌రెడ్డి, వార్డ్ మెంబర్లు ఉప్పుల రవి, భైరబోయిన మౌనిక రాజు, గుర్రాల కరుణ కృష్ణరెడ్డి, పసుల కార్తిక్, ముఖ్య నాయకులు చంద్రచారి, చింతనిప్పుల రఘు, రాజన్న, రాజు, రఘు, ఎక్కటి నర్సింహా రెడ్డి, నరాల రవి, గాయం సూర్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు

నవతెలంగాణ-ములుగు



నూతనంగా ఏర్పడ్డ మల్లంపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నియోజక వర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం మల్లంపల్లి నూతన మండలంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జీఓ విడుదల చేసిన సందర్భంగా మల్లంపల్లి సాధన సమితి జేఏసి నాయకులతో కలిసి జెడ్పీ చైర్‌పర్సన్, జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్‌తో కలిసి సంబరాలు నిర్వహించారు. మల్లంపల్లిలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ జగదీశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మల్లంపల్లి జేఏసీ నాయకుల నాలుగు సంవత్సరాల కృషి ఫలించిందని తెలిపారు. జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మల్లంపల్లి పట్టణ ఏర్పాటుకోసం ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. మల్లంపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడారు. 30 సంవత్సరాల మల్లంపల్లి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నాన్ని సీఎం కేసీఆర్ నేరవేర్చారని, అన్నారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలో భాగంగా మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసి ఆయన మరోసారి మాట తప్పని మడమతిప్పని నాయకునిగా నిరూపించుకున్నారని అన్నారు. మండల ఏర్పాటు కృషి చేసిన కేసీఆర్, కేటీఆర్, సత్యవతి రాథోడ్, దయాకర్ రావు, పల్లారాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాలోతు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే మల్లంపల్లి ప్రజల లక్ష్యం అని , ఆ దిశగా అందరూ పాటుపడాలని కోరారు.



ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వినర్‌గా లకావత్ చందూలాల్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా కన్వినర్ గా గోవిందరావుపేట మండలానికి చెందిన లకావత్ చందూలాల్ నియమితులయ్యారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు మురహరి బిక్షపతి చందులాల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కమిటీ లు పూర్తయిన తరువాత జిల్లా సమావేశం ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటామని అన్నారు. అనంతరం చందూలాల్ కు సంఘం సభ్యులు, పలు రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తెలంగాణ ఉద్యమంలో నిరంతరం శ్రమించిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆ సంఘం ములుగు జిల్లా నూతన కన్వీనర్ లాకావత్ చందులాల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చందులాల్ మాట్లాడుతూ తనకు కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు సహకరించిన ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా చెన్నోజు సూర్యనారాయణ

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా చెన్నోజు సూర్యనారాయణను నియమిస్తూ నియామక పత్రంను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదివారం అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం మండల కమిటీ రద్దు చేశారని, ఇప్పటి నుండి మళ్ళీ పాత కమిటీని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేసి సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మెన్ సమ్మి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్‌రెడ్డి, అధికార ప్రతినిధి మూసినపెల్లి కుమార్‌గౌడ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి నియోజవర్గం సీఎం కేసీఆర్ సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలం కొంపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, వజినేపెల్లి గ్రామంలో రూ.136లక్షలతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం రూ. 100 లక్షలతో నిర్మించిన వృత్తి నైపుణ్యత శిక్షణ భవనాన్ని ప్రారభించారు. భూపాలపల్లి మండలం వజినేపెల్లి వద్ద నిర్మించిన సబ్ స్టేషన్, రూ.220 లక్షలతో నేరుడుపల్లి గ్రామం నుంచి నైన్ పాక గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మాణం పనులు, రూ.150 లక్షలతో నేరేడుపల్లి నుంచి గొర్లవీడు గ్రామాల మధ్య ఉన్న బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందామని అన్నారు. గతంలో కరెంటు సమస్య ఉందని తన దృష్టికి రావడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సబ్ స్టేషన్ మంజూరు చేశారని అన్నారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన మొదటి నెలలో పలు కార్యక్రమాలకు వెళ్తున్న క్రమంలో మోరాంచ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని నిర్ణయం తీసుకోగా నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. రైతులను రాజు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అనేక రకాల సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడలేని విధంగా అమలు చేస్తున్నాడని అన్నారు. ఒక్క రోజు ఓటువేస్తే 5ఏళ్ళు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. ఎన్నికల సమయం సమీపించిన వేళ కొంత మంది జెండా ఎజెండా లేని రాజకీయ పార్టీలు గ్రామాల్లోకి వస్తూ మాయమాటలు చెబుతున్నారని, వారి మాటలు వింటే మోసపోతారని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వానికి మరొకసారి పట్టం కట్టాలని కోరారు. నేరేడుపల్లి గ్రామంలో మహిళ సమైక్య భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు నుంచి రూ.10లక్షలు మంజూరు చేశారు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు సొంత ఖర్చులతో రానున్న రోజుల్లో మండలానికి 300 చొప్పున కుట్టు మిషన్ లను అందజేస్తామని హామీ ఇచ్చారు. జీఎంఆర్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ, అర్హులైన వారికి లైసెన్సులు కూడా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మండలాల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, కొంపెల్లి, గొర్ల వేడు నేరేడుపల్లి వజిన పల్లి, గ్రామాల సర్పంచులు కాసగాని కవిత దేవేందర్, తాటికంటి శంకర్, స్వామి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు మనుగడ

ఎమ్మెల్యే దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు



కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు మనుగడ అని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు మండల బరిగలోనిపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు, యువకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని అన్నారు. కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందించానని, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలాడుతున్నారని అన్నారు. అర్హులైన అందరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. గత ఎన్నికలముందు అనేక హామీలిచ్చి గెలిచిన తరువాత రాష్ట్ర ప్రజలను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని గుర్తు చేశారు.ఓ కార్తకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు

రాష్టంలో యువతకు తీరని అన్యాయం

తెలంగాణ రాష్ట్రంలో యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, లీకేజీల పేరుతో ప్రశ్న పత్రాలు రాష్ట్ర ప్రభుత్వం అమ్ముకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు నియోజక వర్గం రామ్‌నాయక్‌తండ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ నుండి 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో సీతక్క సమక్షంలో ఆదివారం చేరారు. బీఆర్ఎస్ సర్పంచిగా ఓడిపోయిన పోరిక అమనాయక్, ఉపసర్పంచ్ ధరావత్ తారకమ్మ, వార్డ్ మెంబర్స్ ధరమ్ సోత్ బుచ్చమ్మ ధరంసోత్ శారద, శోభన్, దరంసోతు అమృత, ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లీకేజీల పేరుతో ఉద్యోగుల ప్రశ్న పత్రాలను ప్రభుత్వం అమ్ముకుంటుందెన్నారు. గల్లిగల్లీకి ఒక వైన్ షాపు, ఇంటింటికి మద్యం షాపు పాలసీని రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తూ



యువతను పక్క దారి పట్టిస్తుందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ లో చేరిన అమరేందర్‌రెడ్డి

ములుగు మండలం రామ చంద్రపూర్ గ్రామానికి చెందిన లెక్కల అమరేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో పని చేసి ఇటీవల వైఎస్సార్‌టీపీలో చేరి తిరిగి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆయా కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, జిల్లా అధికార ప్రతినిధి ముషిన పెల్లి కుమార్ గౌడ్, మాజీ సహకార సంఘం చైర్మన్ వేముల సమ్మి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, మాజీ ఎంపీటీసీ బీట్ల కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి కోడూరు రమేష్, ఎన్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కోటి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుక్రు, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రవియాదవ్, మండల అధ్యక్షులు చాంద్ పాషా, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ వైఖరిమారాలి

అంగన్‌వాడీల వినూత్న నిరసన

నవతెలంగాణ- తాడ్వాయి

మండల కేంద్రంలో చేపట్టిన అంగన్‌వాడీల సమ్మె తీవ్ర రూపం దాల్చింది. 14వ రోజు ఆదివారంతాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం ఆర్చి గేటు వద్ద, సీఎం కేసీఆర్, గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి స్పందించి తమ ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలని డప్పు చప్పులతో వినుత్నంగా నిరసన తెలిపారు. సమ్మక్క- సారలమ్మ వనదేవతలకు పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కురేందల సమ్మక్క మాట్లాడుతూ గతంలో సీఎం కేసీఆర్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ.26వేల వేతనం ఇవ్వడంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పెన్షన్ ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రావిటీ చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జమున, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సరిత, రుక్మిణి, నిర్మల, వెంకటలక్ష్మి రమ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మక్క, రాజమ్మ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చెవిలో పువ్వుతో వినూత్న నిరసన

నవతెలంగాణ - ములుగు

అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె 14వ రోజు ఆదివారం కొనసాగింది. స్థానిక గాంధీ విగ్రహం ముందు చెవిలో పువ్వు పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రకటించి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభమై 14 రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మరాణి, మోక్ష రాణి, భాగ్యలక్ష్మి, సుమతి, పద్మావతి, కొమురమ్మ, రాజమ్మ, మానస, కల్పన, వనిత, విజయలక్ష్మి, సౌజన్య, సన, రాధిక తదితరులు పాల్గొన్నారు.

శరత్-మ్యాక్సీవిజన్.. ఉచిత నేత్ర పరీక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వరంగల్ శరత్- మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ, పట్టణాల్లోని పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని, వృద్దులకు ఈ ఉచిత కంటి పరీక్షలు ఉపయోగపడతాయని అన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేసుకోవచ్చని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. అంధత్వం లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో క్యాంప్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



నేడు భూ నిర్వాసితుల కమిటీ అత్యవసర సమావేశం

భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేడు(సోమవారం) ఉదయం 11 గంటలకు భూ నిర్వాసితుల అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్టు భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడిచెర్లలో 2017లో ఏర్పాటు చేసిన జెన్కో ఉపరితల బొగ్గు గని హద్దులో ఉన్న డేంజర్ జోన్‌లో ఉన్న నివాస గృహాలను సేకరిస్తామని చెప్పి మళ్ళీ ఒకసారి నిర్వాసితులను మోసం చేయాలని చూస్తున్నదన్నారు. టీఎస్ జెన్కో సంస్థ, ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా కాపురంలో ఉపరితల గని బ్లాక్-1లో బొగ్గు ఉత్పత్తి జరగకుండా, టీఎస్ జెన్కో కాకతీయ పవర్ ప్లాంట్(కేటీపీపీ) చెల్పూర్ లోని మూడు గేట్ల ముందు వేలాదిగా భూ నిర్వాసితులు ఆందోళన, నిరసన, బైఠాయింపు తదితర అంశాలపై సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తాడిచెర్ల డేంజర్ జోన్‌లో గృహాలు ఉన్న బాధిత నిర్వాసితులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదానికి గురైన బీఆర్ఎస్ నాయకుడు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

బీఆర్ఎస్ బుట్టాయిగూడెం గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కుమ్మరి పెద్దోని వెంకటయ్యకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి వచ్చి తిరిగి వెళుండగా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూర్ వద్ద ద్విచక్రవా హనం అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో కాళ్లు, చేతులకు గాయాలు కావడంతో గ్రామస్తులు హుటాహుటిన 108లో సామాజిక ఆస్పత్రికి తరలించారు.

రాజకీయ వేదికలుగా గణేష్ మండపాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే మండలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రచారాన్ని విస్తృతం చేశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ పార్టీల జిల్లాస్థాయి నాయకులు ప్రజా ప్రతినిధులు గణేష్ మండపాలను వేదికగా చేసుకొని ఆ ప్రాంత ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిష్కరిస్తామంటూ విస్తృత ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ప్రధానంగా ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, బీఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, మండల అధ్యక్షులు సాయికుమార్ జడ్పీటీసి తుమ్మల హరిబాబు, అదేవిధంగా బీజేపీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ స్థానిక బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు స్థానిక సర్పంచులు, వార్డు సభ్యులు ఎంపీటీసీలు, చోటామోటా నాయకులందరూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వెలసిన గణేష్ మండపాలు వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమాలు, అన్నదానం కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు. గత నాలుగు సంవత్సరాల్లో ఏనాడు రాజకీయ రంగు పూసుకోని గణేషులు ఈ సంవత్సరం ఎన్నికల ప్రచారానికి రాజకీయ వేదికలకు ఆరంభంగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా మండపాలను నిర్మించుకున్న ఆ ప్రాంత ప్రజలు కూడా తమ నాయకుని తీసుకు రావాలని తమ పార్టీ నాయకులు తీసుకొచ్చి ఆశీర్వాదం తీసుకోవాలని పోటీలు పడుతూ రప్పిస్తుండడంతో మండపాల వద్ద రాజకీయ సందడి నెలకొంది. గణేష్ మండపాల వద్దకు ఆయా పార్టీల రాజకీయ నాయకులు రావడం వారి స్థానిక నాయకులు పరిచయ కార్యక్రమం చేయడం సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం నిర్విరామంగా కొనసాగుతోంది. ఈనెల 27న గణేష నిమజ్జనం కావడంతో మరో మూడు రోజులపాటు ఈ సందడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పార్టీల ప్రతినిధులు అంటున్నారు. రాజకీయ నాయకులు రావడం రాజకీయ సందడితోపాటు ఆ ప్రాంత వినాయకుడికి ఆర్థిక ప్రాధాన్యత కూడా పెరుగు తోందని పేర్కొంటున్నారు.





రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి : జెడ్పీ చైర్మన్ పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి నుంచి కాటారం వరకు మంజూరైన ప్రధాన రహదారి పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్ కోరారు. ఆదివారం మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి రహదారి నిర్మాణం గురించి మాట్లాడారు. పెద్దపల్లి నుంచి కాటారం వరకు రహదారి నిర్మాణం పూర్తయితే ప్రయాణికుల రాకపోకలకు సులభతరమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇటీవల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరీచేసిందని, ఈ క్రమంలోపనులు త్వరగా ప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కాగా పెద్దపల్లి నుంచి కాటారం వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరీ చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల ఎన్నిక

వేదికపై ప్రకటించిన పైడాకుల అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రకటించారు. ఆదివారం మండల కేంద్రంలో పోరాడు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల జాబితాను జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ వెల్లడించారు. మండల అధ్యక్షుడిగా పాలడుగు వెంకటకృష్ణ గతంలోనే ప్రకటించగా నేడు తాజాగా మండల ఉపాధ్యక్షులుగా మందడి ఉత్తరయ్య, గాందర్ల సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా తేల్ల హరి ప్రసాద్, మండల ప్రచార కార్యదర్శిగా గోపిదాసు ఏడుకొండలు, మండల కార్య నిర్వహణ కార్యదర్శిగా ముంద్రాతి ప్రవీణ్, మండల కోశాధికారిగా మాచినేని రాజారావు, మండల కార్యదర్శులుగా మూడ్ ప్రతాప్ సింగ్, తేజావత్ టాక్య, మండల సహాయ కార్యదర్శిగ, కోరం రామ్మోహన్‌తోపాటు మండల కార్యవర్గ సభ్యులతో కలిసి మొత్తం 16 మందితో పూర్తిస్థాయిలో మండల కమిటీ సభ్యులను ప్రకటించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ.. మండలంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి గత మెజారిటీ కీ రెట్టింపు స్థాయిలో ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి పడిగ పార్వతి, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శులు సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు దేపాక కృష్ణ, సూదిరెడ్డి జయమ్మ, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రమిచ్చిన పార్టీకి అవకాశమివ్వాలి

నవతెలంగాణ-మంగపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించి ఈ ప్రాంత ప్రజల ఆ కాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో గెలిపించుకుని సంక్షేమ రాజ్యానికి బాటలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరైన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, లక్షసాయం, తెలంగాణ ఉద్యమ కారులకు ఇండ్ల స్థలాలు, యువ వికాసం, విద్యా భరోసా వంటి పలు ప్రజా సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ జిల్లా చైర్మెన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీలు మసిరెడ్డి వెంకట్ రెడ్డి, తుడి భగవాన్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మైబూబ్ ఖాన్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావ్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన సీఎన్నార్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదివారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో కాటారం పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మంథని నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై వివరించారు. తాను నిరంతరం ప్రజా సమ స్యలను పరిష్కరించే క్రమంలోనే కేటీఆర్ నుంచి పిలుపు వచ్చిందన్నారు. మంథనిలో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తన అభ్యర్థిత్వాన్ని పరిశీంచి, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ బి-ఫామ్ ఇవ్వాలని విన్నవించగా కేటీఆర్ సానుకూలంగా స్పందిం చినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మాట్లాడతా నని చెప్పినట్లు సీఎన్నార్ తెలిపారు.

కార్యదర్శి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్బు రాజేందర్ రెడ్డి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం బాధిత కుటుంబానికి పంచాయతీ కార్యదర్శులు చేయూతనిచ్చారు. జిల్లా పంచాయతీ కార్యదర్శులు తరపున రూ.4.30 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఇందుకు కుటుంబ సభ్యులు పంచాయతీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, వివిధ జిల్లాల అధ్యక్షులు కృష్ణంరాజు, ఆకారపు సురేష్, మనోహర్‌రెడ్డి, రఘు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి రాము, లింగయ్య, నరేష్, వేణుగోపాల్ రెడ్డి, స్వామి, ప్రవీణ్, సాంబశివుడు,తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న అబ్బు రాజేందర్ రెడ్డి కుటుంబానికి పంచాయతీ కార్యదర్శుల తరపున నాలుగు లక్షల 30 వేల రూపాయలను ఆదివారం రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల టీపీఎస్ఎఫ్ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, వివిధ జిల్లాల అధ్యక్షులు కృష్ణంరాజు, ఆకారపు సురేష్, మనోహర్ రెడ్డి, రఘు, జిల్లా అధ్యక్షుడు రాంబాబు ప్రధాన కార్యదర్శి రాము, సాంబశివుడు, లింగయ్య, నరేష్ గారు, వేణుగోపాల్ రెడ్డి, స్వామి ప్రవీణ్, శ్రీకాంత్ దేవేందర్, సునీల్, రవి, శ్రావణ్, దేవేందర్ రెడ్డి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి పెనుకొండ రాజు కూతురు పెనుగొండ అధ్యశ్రీ ఇటీవల డెంగ్యూతో మరణించింది. జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం బాధిత కుటుంబాన్ని సర్పంచ్ జనగామ స్వరూప బాపు, కాంగ్రెస్ రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య పరామర్శించి 50 కిలోలబియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు జనగామ లక్ష్మీ రాజాం,అజ్మీరా శివ, మాంతయ్య సారయ్య, బాపు, సంపత్, రాజ్‌కుమార్, ప్రశాంత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి పరామర్శించారు.మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన అబ్బు రాజేందర్ రెడ్డి, ముడుతనపెల్లి వెంకట్రాజం ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తూముల నరేందర్, ఉడుత పోశాలులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ జోరుక సదయ్య, వరంగల్ ఏఎంసి డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావు, ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి,నాయకులు నరహరి వెంకట్ రెడ్డి, రవి, తదితరులు ఉన్నారు.

పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బాసర గ్రామంలోని రెడ్డి బజార్ వినాయక మండపంలో ఆదివారం పీఏసీఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై అక్కడికి వచ్చిన ప్రజలతో పరిచయాలు పెంచుకొన్నారు. ఎన్నికల వాతావరణం ప్రారంభం కావడంతో అన్నదాన కార్యక్రమాలకు రాజకీయ నాయకుల హాజరు పెరిగింది. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు జెడ్పీటీసీతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని ఎక్స్ రోడ్ గణేష్‌నగర్ పాడి రమేష్ ఇంటి సమీపంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, ఇబ్రహీం పల్లి సర్పంచ్ డబ్బెట సరోజ రాజేష్, చింతకాని మాజీ సర్పంచ్ మందల లక్ష్మారెడ్డి, గణేష్ నగర్ కాలనీ అధ్యక్షుడు చీర్ల సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి పాడి రమేష్, కోశాధికారి కోటేశ్వర చారి, రమేష్, గౌరవ అధ్యక్షుడు ఈటా రెడ్డి, ప్రచార కార్యదర్శులు సత్తిరెడ్డి , వావిళ్ళ సారయ్య, గణేష్ నగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

గ్రీన్ వుడ్ పాఠశాల ఆధ్వర్యంలో...

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రీన్ వుడ్ హైస్కూల్ సమీపంలోని గణపతి మండపం వద్ద ఆదివారం అన్నదానం చేశారు. పాఠశాల యాజమాన్యం చీరల శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ పాల్గొన్నారు. కుదురుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

ములుగు :ములుగులోని నాయకపోడ్‌వాడలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలు పూజ చేశారు. ఉత్సవ కమిటీ ఈసభ్యులు కొత్త సదయ్య, అరిగెల రవి, కొత్త రవి, మొట్లెపెల్లి చంద్రయ్య, చిర్ర మహేష్ తదితరులు పాల్గన్నారు. గణేష్ చౌక్ మండపం వద్ద నగరపు రమేష్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులను బర్తరఫ్ చేయాలి

బీఎస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జీలు బడే కృష్ణ, పశులాది ముఖేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట



టీఎస్పీఎస్సీ చైర్మెన్, సభ్యులను బర్తరఫ్ చేయాలని బీఎస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జిలు బడే కృష్ణ, పసులాది ముఖేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు కోకిల అజయ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, జూన్ 11న టీఎస్పీఎస్సీ రెండోసారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు కేసీఆర్ నిరుద్యోగుల ద్రోహి అనడానికి నిదర్శనం అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ సూత్రదారులు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఉన్నారని, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరైన వారికంటే కొత్తగా 270 ఓఎంఆర్ షీట్లు అదనంగా ఎలా వచ్చాయో టీఎస్పీఎస్సీ చైర్మన్ సమాధానం చెప్పాలని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల కోచింగ్ కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన పోరాటాలకు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. నవంబర్‌లో నిర్వహించబోయే గ్రూప్-2 పరీక్షలు కూడా కొత్త కమిషన్ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ఎంక్వైరీ నిర్వహించకుండా కేసీఆర్ కు వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో, నిరుద్యోగుల తో ఆందోళన పోరాటాలు ఉంటాయన్నారు. పోలీసుల ద్వారా అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ కోశాధికారి డొంక చిన్ని, మండల బీవీఎఫ్ కన్వీనర్ గడ్డం ప్రవీణ్, నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ సందీప్ సంగి, ఈర్ల ఏడుకొండలు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల మరమ్మత్తు చేపట్టాలి : బీఎస్పీ

నవతెలంగాణ - కాటారం



353సి జాతీయ రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో కుల సంఘాల నాయకులను కలుపుకొని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ హాజరై మాట్లాడతూ భూపాలపల్లి నుండి కాలేశ్వరం వరకు ఉన్న జాతీయ రహదారి , కాటారం నుంచి మంథని వరకు ఉన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. నాణ్యత లేని రోడ్లు వేయడం వల్ల అడుగడుగునా గుంతలు పడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అధిక లోడ్లతో ఇసుక, బొగ్గు ఈ ప్రాంతాల నుండి వివిధ ప్రాంతాలకు తరలించడం తో రహదార్లు గుంతలు పడి హనదారులకు ప్రమాదకంగా మారాయన్నారు. జాతీయ రహదారిపై కొన్ని నెలలుగా చాలా ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. స్థానికంగా ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే,జడ్పీ చైర్‌పర్సన్ లు ఉన్నప్పటికీ కూడా రహదారులు ఈ స్థితిలో ఉండటం విచారకరమని తెలిపారు. మరమ్మతులు చేపట్టకుంటే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల రాకేష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ బొడ్డు రాజకుమార్, మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఏటసంపత్, వాసంపల్లి వేణు,యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు వక్కల బాపు, మంత్రి మధు, పొట్ట పోషయ్య, మారపాక వెంకటస్వామి, లడ్డు, కుమార్ తదితరులు పాల్గొన్నారు

మన ఆరోగ్యం మన చేతుల్లోనే...

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ నూతనంగా ఏర్పాటు చేసిన 'మోడీ కేర్' రిటైల్ షాప్ ను వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. మోడీకేర్ ఉత్పత్తులను ఆదరించాలని అన్నారు. జీవనశైలి మార్చుకుంటేనే ఆరోగ్యం సాధ్యమవుతుందని వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్,పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, భారాస పార్టీ మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్,గ్రామ పెద్దలు తుంగల గట్టయ్య, మజీద్, ఫొటో స్టూడియో రాజు, సుంకరి పున్నంచందర్, శీలం లక్ష్మణ్, సుంకె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌లు అందరూ ఏకం కావాలి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

రానున్న ఎన్నికల్లో ముదిరాజ్ లు అందరూ ఏకమై ఐక్యంగా పోరాడాలని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటి హాల్లో జిల్లా నాయకులు చెక్క బాబూరావు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్నది ఎన్నికల సమయం కావున రాష్ట్రంలో నీ అన్ని ముదిరాజ్ సంఘాలు ఏకం అయి మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మనకు రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందేలా ఐక్య కార్యాచరణ ఉద్యమాలు చేయాలన్నారు. గ్రామాల్లో ముదిరాజ్ లు అందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని,గ్రామ ముదిరాజ్ లకు మోటివేషన్ చేసే బాధ్యత మెపా తీసుకోవాలన్నారు.రాజకీయాలకు అతీతంగా విద్య ఉద్యోగ సాధికారత కోసం మెపా పని చేస్తుందన్నారు.అనంతరం మెపా మొగుళ్లపల్లి మండల కమిటీ నీ ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులు గా నీరటి మహేందర్, ప్రధాన కార్యదర్శి గా కోడెమాలా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా బండి మహేష్, నారెడ్ల రాజు సంయుక్త కార్యదర్శులుగా బొల్లా సాంబమూర్తి, కోశాధికారిగా యాట మహిపాల్ కార్యవర్గ సభ్యులుగా నరేష్ కుమార్ రాజు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కౌటాం రమేష్ ఉపాధ్యక్షులు అల్లం స్వామి కోశాధికారి జోరు ఈశ్వర్ జిల్లా యూత్ కార్యదర్శి బొల్లా హరీష్ జిల్లా నాయకులు చెక్క సాంబయ్య బిర్రి ఓదెలు మునిగాలా రమేష్, బిర్రి పథ్విరాజ్,మెపా

లక్ష్మణ్‌బాబు రాకతో బీఆర్ఎస్ నాయకుల్లో ఉరకలేస్తున్న ఉత్సాహం

ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు పై పూర్తి ధీమాతో ఉన్న పార్టీ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ





ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కాకులమర్రి లక్ష్మీనరసింహారావు (లక్ష్మణ్ బాబు)ను, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ములుగు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిగా నియమించడంతో జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల్లో మళ్ళీ ఉత్సాహం రెట్టింపు అయింది. ఈసారి కూడా గెలుపు తమదే అనే ధీమా నాయకుల్లో మొదలైంది. బీఆర్ఎస్ జెడ్పీ చైర్మెన్‌గా ఉన్న కుసుమ జగదీష్ అకాల మరణంతో పార్టీ పూర్తిగా బలహీనపడింది. నాయకుల్లో ఉత్సాహం తగ్గిపోయింది. కాంగ్రెస్ నాయకుల్లో మాత్రం ములుగు జిల్లా వ్యాప్తంగా పార్టీ గెలుపు పై పూర్తి ధీమా పెరిగింది. తమదే గెలుపు అంటూ ఆయా మండలాల్లో చర్చలు ప్రారంభమయ్యాయి. అయితే బీఆర్ఎస్‌లో మళ్లీ ఉత్సాహం రావాలంటే సరైన నాయకుడు కావాలని సీఎం కేసీఆర్ మంత్రివర్గాన్ని ఆదేశించినట్లు తెలిసింది. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఎలాంటి పదవి లేకపోయినా ఏటూరునాగారం సానికుడైన కాకులమర్రి లక్ష్మణరావు పార్టీకి ఎంతో సేవ చేస్తూ వచ్చారు. సర్పంచ్ ,ఎంపీటీసీ, ఎమ్మెల్యేగా నిలబడ్డ పార్టీ ప్రతి అభ్యర్థుల గెలుపు కోసం ఎలక్షన్లలో అహర్నిశలు ఆయన కష్టపడ్డారు. జిల్లాల్లో జరిగిన ప్రతి మంత్రివర్గ సమావేశాల్లో కూడా పాల్గొని మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలతో మమేకమై పనిచేశారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. పార్టీ నుండి ఎలాంటి నిధులు లేకపోయినా లక్ష్మణ్ బాబు పార్టీ నుండి ఏమాత్రం ఆశించకుండా తన సొంత ఆదాయం నుండే పార్టీ అభివద్ధి కోసం ఖర్చు చేస్తూ వస్తున్నారు. కాగా జడ్పీ చైర్మన్గా ఉన్న కుసుమ జగదీష్ అకాల మరణంతో పార్టీ నాయకత్వంలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి నిలబడే ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలంటే పార్టీకి బలమైన నాయకత్వం అందించే వారు కావాలని మంత్రివర్గం ఆలోచించింది. వెంటనే లక్ష్మణ్ బాబు పేరును మంత్రివర్గం సీఎం దష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఎలాంటి సందిగ్ధం లేకుండా ఆయనకు పార్టీ ములుగు జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఆ రోజు నుండి ప్రతి మండలంలోని పార్టీ నాయకులను ఏకం చేస్తూ పార్టీ బలోపేతానికి లక్ష్మణ్ బాబు నడుం బిగించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి నీ గెలిపించడానికి సీఎం కేసీఆర్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి రాత్రి పగలు తేడా లేకుండా లక్ష్మణ్ బాబు అహర్నిశలు కష్టపడడాన్ని ప్రజలు ఆయన సేవలను స్వాగతిస్తున్నారు.

నాయకుల్లో పెరిగిన ఉత్సాహం

బడే నాగజ్యోతి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించినప్పటి నుండి నాయకుల్లో ఒకవైపు ఉత్సాహం ఉన్న మరోవైపు నిరాశ మిగిలింది. పార్టీ నడిపించే సరైన నాయకత్వం లేక నాయకులు గెలుపు ఓటములపై అప్పుడే అంచనాలు వేసుకున్నారు. కాగా లక్ష్మణ్ బాబుకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన నాటినుండి ప్రతి మండలంలో కూడా నాయకుల్లో నూతన ఉత్తేజం మొదలైంది. తిరిగి పార్టీ గెలుపు ఖాయమని నాయకుల్లో భరోసా కలిగింది. ఇదే ధీమాతో లక్ష్మణ్‌బాబు ముందుకు వెళుతూ ప్రతి మండలంలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తూ పార్టీని ఒక తాటిపై నడిపిస్తున్నారు.



దాత లక్ష్మణ్‌బాబుకు గ్రామ గ్రామాన నీరాజనాలు

పేద కుటుంబాలకు, పేద విద్యార్థులకు, బాధిత కుటుంబాలకు అండగా నిలబడి వారికి ఆర్థికంగా సహాయం చేసిన లక్ష్మణ్ బాబుకు ఆయన సేవలను గుర్తించిన ప్రజలు గ్రామ గ్రామాన నిరాజనాలు పలుకుతున్నారు. ఏటూరునాగారం మండలం చుట్టుపక్కన మండలాల్లో కూడా చాలా కుటుంబాల్లో గ్రామాల్లో కూడా ఆయన ఆర్థికంగా సేవలు అందించిన సందర్భాలు ఉన్నాయి. ఏటూరు నాగారం సామాజిక ఆసుపత్రికి అంబులెన్స్ అందించి నాలుగు మండలాల ప్రజలకు ఆసుపత్రికి రావడానికి సౌకర్యాన్ని కల్పించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు.

దళిత, గిరిజనులపై దాడులను అరికట్టాలి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-హసన్‌పర్తి



దళిత, గిరిజనులు పై జరుగుతున్న దాడులను అరికట్టెందుకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను ఆదివారం దళితబహుజన ఫ్రంట్ రాష్ర కార్యదర్శి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు చుంచు రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైద్రబాద్‌లో రాష్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో రెవెన్యూ, పోలీసులు తీవ్ర నిర్లక్ష్యం, వివక్ష పాటిస్తుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రజాసంఘాలతో కూడిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి ఎర్పాటు చేయాలన్నారు. ప్రతి మూడు నెలలకొసారి నిర్వహించాల్సని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమావేశాలను మూడు నెలలకొకసారి జరిపె విధంగా చర్యలు తీసుకొవాలని కోరారు. దళితులపై దాడులు చేస్తున్న నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపకుండా 41 సిఅర్‌పీసీని సాకుగా చూపి నిందితులకు పోలీసులే స్టేషను బెయిల్ ఇస్తూ ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక రక్షణ చట్టం స్పూర్తిని నీరుగార్చడంతో నిందితులు తిరిగి దాడులు చేయడం, రాజీకి బాధితులను భయభ్రాంతులకు గురిచేయడం షరా మాములుగా మారిందన్నారు. బాధితులకు చట్టం ప్రకారం అందించాల్సిన తక్షణ సహయం, నష్టపరిహారం, పునరావాసం కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ బాధితులకు మూడు దశలలో చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని మొదటి దశ నష్ట పరిహారం అందించి చేతులు దులుపు కుంటున్నారని వివరించారు. చట్ట పరిరక్షణకు ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ రూట్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. చైర్మన్ ఇందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారిలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి తదితరులున్నారు.

తెలంగాణ రాష్ట్ర ముస్లిం డిక్లరేషన్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ముస్లిం మైనారిటీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. రాజకీయ, నామినేటేడ్ ప్రాతినిధ్యం, బడ్జెట్ కేటాయింపులు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సబ్సిడీ లోన్లు.. ఇలా ఏ రంగాలలో చూసినా సరియైన ప్రాతినిధ్యం లభించడం లేదు. ఏన్నో ఆకాంక్షలతో సాధించుకున్న రాష్ట్రంలో ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలలో భాగంగానే పరిగణిస్తున్నారు. అత్యంత పేదరికంలో జీవనం గడుపుతున్న ముస్లింల కోసం గత పది సంవత్సరాల సీఎం కేసీఆర్ సాహెబ్ ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రత్యేక పథకం అమలు కాలేదు. సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమీషన్, సుధీర్ కమీషన్ రిపోర్టులు ముస్లింలలోని అత్యంత పేదరికాన్ని కళ్లకు కట్టినట్టు చూపించాయి. ఈ రిపోర్టుల మీద పూర్తి అవగాహన ఉన్న సీఎం కేసీఆర్ లో కనీసం చలనం లేదు. ముస్లింలను అభివృద్ధి పథంలో తీసుకురావడానికి ప్రత్యేక పథకాలు రూపొందించే చిత్తశుద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేదు. దీనిని వివక్ష చూపడం అని కాకపోతే ఏమంటారు ?తెలంగాణ ముస్లింల సాంఘిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను రాజకీయ ఎజెండా మీదికి తేవడానికి తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీఆధ్వర్యంలో సమగ్రమైన అధ్యయనం జరిపి మొత్తం 22 డిమాండ్లతో తెలంగాణ ముస్లిం డిక్లరేషన్ రూపొందించారు.. ఇకనైనా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందే డిక్లరేషన్ లోని డిమాండ్లను పరిష్కరించాలి. . వాటి అమలుకై ఒక కార్యాచరణ ప్రకటించాలి. వీటన్నింటిపై స్పష్టత ఇచ్చిన పార్టీలకే ఈసారి ఎన్నికలలో ముస్లింలు మద్దతు పలుకుతారు. వారికి ఓటు వేసే విషయంలో ఆలోచిస్తారు.ముఖ్య అతిథులుప్రొ. మహమ్మద్ అన్సారీ – ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ అండ్ మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు. స్కైబాబ (షేక్ యూసుఫ్ బాబా) – కవి, రచయిత, తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాక్ రాష్ట్ర నాయకులు.ప్రధాన వక్తసయ్యద్ సలీమ్ పాష – తెలంగాణ ఉద్యమ విద్యార్థి ఉద్యమకారులు అండ్ తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాక్ రాష్ట్ర కన్వీనర్.అతిథులుగా కాజీపేట దర్గా పీఠధిపతి కుశ్రుపాషా.డ్రా. రాజమోహమ్మద్.వివిధ పార్టీల నాయకులు తెరాస సయ్యద్ మాసూద్.టీడీపీ హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి ఎండీ. రహీం కాంగ్రెస్ఎండీ. ఆయుబ్ వాలివుళ్ళ ఖాద్రి ప్రోగ్రాం కన్వినర్ లు ముషయిడ్ తహశీర్.అబ్దుల్ ఖార్. ల తో పాటు వివిధ జాముతుల మత పెద్దలు పాల్గొన్నారు.

బదిలీల్లో అక్రమాలను అరికట్టాలి : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-హన్మకొండ



ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రవీందర్ రాజు అధ్యక్షత జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం పూర్తయిన ప్రధానోపాధ్యాయుల బదిలీల్లో స్పౌస్ దగ్గరికి వెళ్లాలన్న నిబంధన పాటించలేదని, కొంతమంది ప్రధానోపాధ్యాయులు స్పౌజ్ క్యాటగిరి పాయింట్ల వాడుకొని హెచ్ఆర్ఏ పాఠశాలలు ఎంపిక చేసుకున్నారని, అట్టివారిని విచారణ జరిపి బదిలీలు రద్దు చేయాలని అన్నారు .హనుమకొండ జిల్లాలో ఈ మేరకు అక్రమాలు జరిగాయని వాటిని రద్దు చేయాలని అన్నారు. త్వరలో జరగబోయే స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ కేటగిరీ బదిలీల్లో స్పౌజ్ నిబంధన కచ్చితంగా పాటించాలని, స్పౌస్ దగ్గరికి ఉన్న పాఠశాలలు ఎంపిక చేసుకోవాలని ఈ మేరకు ముందుగా వారి ఆప్షన్లను తనిఖీ చేసి అలాట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు .మెడికల్ క్యాటగిరి, ప్రిఫరెన్షియల్ కేటగిరీలో వైద్య కారణాలపై బదిలీ పెట్టుకున్న వారిని ఫిజికల్ వెరిఫికేషన్ చేసి నిర్ధారణ చేయాలని ఈ మేరకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి అర్హులకు మాత్రమే బదిలీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా బదిలీ పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతుల్లో అన్ని ఖాళీలు చూపించాలని అన్నారు. రెండుసార్లు పదోన్నతులు తిరస్కరించిన వారిని పదోన్నతుల జాబితా నుండి తొలగించాలని అన్నారు.ఇంకా ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, జి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన 1 వార్డు మెంబర్ తొర్నే లక్ష్మీ కుమారుడు తొర్నే అనిల్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థీదేహాన్ని నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి మతుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), ఉప సర్పంచ్ కిన్నెర మణి, బిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రావు, కిషన్, రాజేశ్వర్ రావు, నగేష్, రమేష్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి దొంతి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కొమండ్ల శ్రీనివాస్ రెడ్డి తండ్రి కోమండ్ల ఉప్పల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా దశదినకర్మ కి మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నివాళుర్పించారు. వీరి వెంట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మండల నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు పోలిశెట్టి భాను, ఈదునూరి దిలీప్, గంధం రాజు మృతుని కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

9వ రోజు చేరుకున్న విద్యార్థుల నిరాహార దీక్ష

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆదివారం పి.హెచ్.డి కేటగిరి-2 అడ్మిషన్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని శాంతియుతంగా నిం'సన తెలుపుతున్న విద్యార్థులపై వీసీ రమేష్ రిజి స్ట్రార్ రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు లు కుట్రలు చేసి పోలీసుల చేత దాడి చేయించడాన్ని నిరసిస్తూ చేస్తున్న నిరాహార దీక్ష లు ఆదివారం19వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను తెలంగాణ ప్రాంత ఉపాధ్యయా సం ఘం వైస్ ప్రెసిడెంట్ జి.జగపతి రావు ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ అంటే విద్య వ్యవస్థకు విద్యా ర్థులకు మేధావులకు నిలయమని అలాంటి యూనివర్సిటీలను వి.సి ప్రో.రమేష్ రిజిస్ట్రార్ రిటైర్డ్ ప్రో.శ్రీనివాసరావులు కలిసి నిర్లక్ష్యం చేస్తూ భ్రష్టు పట్టిస్తు న్నారన్నారు. సాయంత్రం దీక్ష ప్రైవేట్ లెక్చలర్ అసోసియేషన్ నాయకులు ధరావత్ రవి నాయక్ విద్యార్థులకు నిమ్మరసం ఇచ్చి విరమి ంచారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు పోలీసుల చేతిలో గాయపడిన భాదితులు అం బాల కిరణ్, అరెగంటి నాగరాజు,మట్టెడ కుమార్ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ నాయకులు నిమ్మల రాజేష్, బొట్ల మనోహర్,ఎమ్.డి పాషా,గుండేటి సుమన్, భార్గవ్, మేకల రాజేందర్ తదితరులు పాల్గొ న్నారు.



బహుజనులను అణిచివేస్తూ రెడ్లను పెంచి పోషిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ధర్మ సమాజ్ నియోజకవర్గ అభ్యర్థి పూరెళ్ల రమేష్

నవతలెంగాణ-ఆత్మకూర్



బీసీ, ఎస్సి, ఎస్టి బహుజనుల ఓట్లతో గెలిచి కాంట్రాక్టు పనులను,ప్రభుత్వ పథకాలను అగ్రవర్ణాలకు అందిస్తూ బహుజనులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్న రెడ్డిల పాలనకు చమర గీతం పాడాలని ధర్మ సమాజ్ పార్టీ పరకాల నియోజకవర్గ అభ్యర్థి పూరెళ్ల రమేష్ పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్ర 13వ రోజు ఆదివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ బహుజనులకు జరుగుతున్న అన్యాలను వివరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూపరకాల నియోజకవర్గంలో అత్యధికంగా బిసి,ఎస్సి,ఎస్టీ ప్రజల ఓట్లు ఉన్నప్పటికి అత్యల్పంగ ఓట్లు ఉన్న రెడ్లు గెలుస్తున్నారని రెడ్ల ఆధిపత్యానికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్లు తెచ్చి గ్రామాలలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి అభివద్ధి పనులు చేశారో శ్వేతా పత్రం విడుదల చేసి ప్రజలకు తెలియజేయాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలు బీసీ, ఎస్సి, ఎస్టీ, ప్రజలకి అందకుండా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అడ్డుపడి కేవలం రెడ్డి సామాజిక వర్గానికి ప్రభుత్వ ఫలాలు అందిస్తూ అభివద్ధి అనే పదాన్ని విస్మరించాడని మండిపడ్డారు. ఇలాంటి ఈ రెడ్ల ఆధిపత్య సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకిలించి రాబోయే ఎన్నికల్లో రెడ్ల రాజ్యాన్ని బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అగ్రకులాలతో రాజకీయ యుద్ధం చేయడానికి ధర్మ సమాజ్ పార్టీ నుండి పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా అణగారిన కులాల తరపున ఎన్నికల బరిలో నిలబడడం జరిగిందని ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ పాదయాత్రలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రాజు పూలమాల, పాదయాత్ర ఇంచార్జ్ రత్నాకర్,జిల్లా నాయకులు సిలువేరు రవి, నియోజకవర్గ నాయకులు మైదం రవి, కొడెపాక ప్రతాప్,మసికే మధు, తదితరులు పాల్గొన్నారు.

వేయిస్తంభాల దేవాలయంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభముల దేవాలయంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహెూత్సవములు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం ఉదయం రుద్రేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వర్తించి అనంతరం ఆల యంలోని ఉత్తిష్ఠ గణపతి కి పంచామృత అభిషేకం షోడశోపచార పూజలు నిర్వర్తించిన అనంతరం స్వామివారిని శ్వేతార్క గణపతిగా అలంకరించి అలాగే స్వామివారిని హంస వాహనంపై నగరంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామివారికి వాహన సేవ చేయడం జరిగింది తదనంతరం ఆలయంలోని యాగశాలలో డాక్టర్ వరిమడ్ల పద్మావతి ఆధ్వర్యంలో నిత్య హెూమాది కార్యక్రమాలు గణపతి నవగ్రహ హెూమాలు చేయడం జరిగింది అలాగే మధ్యాహ్న సమయంలో ప్రముఖ బిల్డర్ వేముల సత్యమూర్తి గారి సౌజన్యంతో దేవాలయంలో నిత్యం నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేయడం జరి గింది. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈరోజు ఆదివారం కావడంతో వివిధ జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో రుద్రేశ్వర సేవా సమితి సభ్యులు మరియు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు. పై కార్యక్రమాలు అన్ని దేవాలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఆధ్యాత్మిక చింతనతోనే ధర్మ రక్షణ: ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆధ్యాత్మిక చింతనతోనే ధర్మం రక్షింపబడుతుందని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. మండల కేంద్రంలోని నల్లగట్టుగుట్ట ప్రొఫెసర్స్ కాలనీ అభిరాం అపార్టుమెంట్‌లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అపార్టుమెంట్ నివాసి దండ స్వరూపసంపత్‌రెడ్డి దంపతుల అన్నదాన కార్యక్రమాన్ని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ప్రారంభించి మాట్లాడారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించుకున్నప్పుడే భవిష్యత్తు తరాలకు మార్గదర్శనమన్నారు. సేవ చేయడం అందరికి అవకాశం రాదని అవకాశం వచ్చినప్పుడే దాన్ని ఆచరణలో పెట్టడం మానవుడిలోని సేవాతత్పరతకు మూలమన్నారు. ఎదుటివారిని ప్రేమించడం, వారికి సహాయం చేయడం దైవ మార్గమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రామయ్య, కాంట్రాక్టర్ పావుశెట్టి కిరణ్, ఫార్చునర్స్ రెసిడెన్సి ప్రెసిడెంట్ బొక్క కుమార్, ఎథర్, ఈశ్వర్, మహెందర్, రాజు, మహెందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 పేపర్ లీకేజీల ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ

నవతెలంగాణ-శాయంపేట

గత ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగాన్ని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి, నిత్యం పేపర్ లీకేజీలతో తెలంగాణలోని నిరుద్యోగులను, వారి జీవితాలను, వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నటువంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దెదింపాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 1 పేపర్ ప్రిలిమ్స్ రద్దు కావడం అనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనమని, అదేవిధంగా పేపర్ - 2, గ్రూపు - 4 లాంటి పరీక్షలను ఈ విధంగా లీకేజీలు చేస్తూ నిత్యం నిరుద్యోగంతో పేదరికంతో జీవిస్తున్నటువంటి తెలంగాణ నీరుఉద్యోగులందరినీ కేసీఆర్ ప్రభుత్వం ఒక నిర్లక్ష్య వైఖరితో చూస్తున్నదని, విద్యార్థులు కొన్ని రోజుల తరబడి ఈ పరీక్షలు రాయాలని ఉద్దేశంతోనే ఒక పూట పస్తులు ఉంటూ పరీక్షలకు రాత్రి పగలు కష్టపడి చదువుతుంటే కేసీఆర్ ప్రభుత్వం మాత్రం అన్ని పరీక్షల పేపర్లను లీకేజీలు చేస్తూ వారి యొక్క భవిష్యత్తును జీవితాన్ని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఉద్యోగాలు వదిలి నిరుద్యోగులు గ్రామం వదిలి పట్టణాలలో కోచింగులు తీసుకుంటూ రాత్రి పగలు కష్టపడి చదివితే ఆఖరికి వారికి నిరాశ మిగిల్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఏకమై గద్దె దింపాలని అన్నారు. లేదంటే ఈ గ్రూప్ 1 పేపర్ రద్దు కు నైతిక బాధ్యత వహిస్తూ టిఎస్పిఎస్సి వెంటనే ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జయప్రదం చేయాలి : ఇసునం మహేందర్

నవతెలంగాణ- కాటారం

అక్టోబర్ 2న జరగబోయే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్, మండల అధ్యక్షుడు కాసిపేట కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మహేందర్ నవతెలంగాణతో మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం అక్టోబర్ 2,1998లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందన్నారు. దానికి నిదర్శనం మొన్న జరిగిన కొత్త పార్లమెంట్ ప్రారంభ సభలో సభ్యులకు ఇచ్చిన రాజ్యాంగ పీఠికలో సామ్యవాదం లౌకికత్వం అనే అంశాలను తొలగించడమే అని అన్నారు. సనాతన ధర్మం పేరుతో రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి కేవీపీఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని మహేందర్ తెలిపారు.



బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

భారీగా చేరుతున్న కాంగ్రెస్‌శ్రేణులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. మంథని పట్టణం లోని రాజగృహ లో మంథనిఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో ఆదివారం పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపు కోసం తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీ జెండా ఎగరడం, మధన్నగెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్, పీఏసీఎస్ డైరెక్టర్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.



గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న గండ్ర రమణారెడ్డి గెలుపు కోసం భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గణపురం మండలం ప్రెసిడెంట్ పోలుసాని నర్సింగరావు, పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి అధ్వర్యంలో ఆదివారం అన్నారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గండ్ర యువసేన నాయకుడు మిట్టపెల్లి అరవింద్ తనతో పాటు సోషల్ మీడియా కన్వీనర్ వీసం భారత్ రెడ్డి, ఎంపెల్లి రాకేష్, బొజ్జ ప్రవీణ్ ,దేశినేని వసంత్, గండ్ర యువసేన నాయకులు కరాటే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని గెలిపించుకుందాం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని అధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో కలిసి పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మీనర్సింహరావు మాట్లాడుతూ బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలతోపాటు మన జిల్లాపై ప్రత్యేక దష్టి ఉందని, ఆయన చొరవతోనే మరింత అభివద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు గెలిస్తే అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పార్టీలు అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న పథకాలన్నీ నిరుపయోగంగా మారుతాయన్నారు. ఎమ్మెల్యేగా గెలవడానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలే అండగా నిలబడాలని జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి తెలిపారు. పార్టీ సమావేశానికి హాజరైన ఆమె మాట్లాడారు. పార్టీలోని సీనియర్లు జూనియర్లను నచ్చజెప్పి ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఉన్నా సర్దుకపోయి పార్టీగెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ అంతటి విజయ, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు కోట నర్సింహులు, జాడి లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు సుగ్గుల సమ్మయ్య, సర్దార్ పాషా, మల్లారెడ్డి, ప్రదీప్‌రావు, కూనూరు మహేష్, నాగరాజు, సలీం, చంద్రబాబు, బోజారావు, చిన్ని, ఖాజాపాషా, శ్రీనివాస్, వలిబాబు, ఫతైమహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మద్దెల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ లో చేరడం వల్ల విద్యార్థుల్లో సేవాభావం, సోదర భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్‌లో చేరి నవ సమాజ నిర్మాణంలో పాల్పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్,అధ్యాపకులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, భరత్ రెడ్డి, రమేష్, సీనియర్ అసిస్టెంట్ రాములు సబార్డినేట్ షబ్బీర్, పాల్గొని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం



జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థుల ఆట పాటలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో

ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ములుగు

కన్నాయిగూడెం మండలం ముప్పనపెల్లి గ్రామంలో ఇటీవల దేవరకొండ సుధాకర్ వారం రోజుల క్రితం కిడ్నీ నొప్పితో బాధపడుతూ వరంగల్‌లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్‌లో కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్నాడు. సుధాకర్ (సెలూన్ షాప్) చేతి వృత్తి చేసుకొని జీవనం గడిపేవాడు. రెండు నెలలు ఇంట్లో నుండి కదలలేని పరిస్థితిలో తనని ఎవరైనా దాతలు సహాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నాడు. ముప్పనపల్లి సహాయం నిధి టీం సభ్యులు, దాతల సహకారంతో ఆదివారం సుధాకర్‌ను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముప్పనపెల్లి సహాయ నిధి టీం సభ్యులు అబ్బు సతీష్, చిదిరి సుమన్, ఎండీ రియాజ్, గంగరాజు, వెంకట్, రాజేష్, పవన్, విజయ్, నామని రాజేష్, కాటన్ రెడ్డి, బొసోల్లా మోహన్, వెంకటయ్య, సునార్కని మల్లేష్, కిరణ్ రాజు, మహేష్, పూలల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై సాంబమూర్తికి సన్మానం

నవతెలంగాణ-గణపురం

మండలం లోని లక్ష్మారెడ్డిపల్లి యూత్ ఆధ్వర్యంలో ఎస్సై మచ్చ సాంబమూర్తిని సన్మానించారు. ఆదివారం వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాన్నదాన కార్యక్రమంలో ఎస్ఐ మచ్చ సాంబమూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్ఐ సాంబమూర్తిని శాలువాతో సత్కరించారు.

ప్రజల పోరాట ఫలితమే...

మల్లంపెల్లి మండలం ఏర్పాటు

నూతన మండలానికి జేడీ మండలం గా నామకరణం చేయాలి

మండల సాధన సమితి నాయకులను సన్మానించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

ప్రజల పోరాట పరిధిని మల్లంపల్లి మండలంలో ఏర్పడిందని, మల్లంపల్లి మండలాన్ని క్రీస్తుశేషులు జగదీష్ పేరు మీద నమ్మకం చేయాలని జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మల్లంపల్లి మండలం నూతనంగా ఏర్పాటు జరగడంతో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ప్రజలతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత 10 ఏండ్లుగా మల్లం పల్లి ప్రజలు అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారానే ఈ రోజు మండలం సాధ్యం అయిందని మల్లంపల్లి మండలం కావాలని అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న క్రమస్తులో ఈ ప్రాంత ప్రజల ఆశయాలకు అనుగుణంగా అసెంబ్లీలో, ముఖ్య మంత్రి, మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. సబ్బండ వర్గాలు మల్లంపల్లి మండల సాధన కోసం కులాలకు అతీతంగా యువత, అన్ని వర్గాల ప్రజలు నిరసనలు తెలిపి ఉద్యమాల ద్వారా చిరకాల స్వప్నం మల్లంపల్లి మండలం సాధించుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మన పోరాటాలు, త్యాగాలు ఉద్యమాల ద్వారానే అనేక విజయాలు సాధించామనే దానికి ఇదే నిదర్శనం అన్నారు. మన హక్కులను కాపాడుకోవడానికి అందరం కలసి కట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నూతన మండల అభివృద్ధికి అందరం కలసి పని చేస్తామని అన్నారు. అనంతరం మండల జాక్ నాయకులను శాలువాతో సీతక్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులకు మండల అధ్యక్షులు మల్లం పెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







పిన్నవారి వీధి గణపతిని దర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మట్టెవాడ

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరంగల్ పిన్న వారి వీధిలో కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యూనిట్ వారు ప్రతి సంవత్సరం వినూత్నంగా గణనాధుని వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూనిట్ వారి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాధునికి దర్శించుకొని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నరేందర్ వాణి దంపతులు అక్కడే భారీ సెట్టింగులతో ఏర్పాటు చేసిన రామ మందిరం, కేదార్‌నాథ్ఆలయం, తెలంగాణ సచివాలయం, ఇస్రో రాకెట్, విక్రమ్ ల్యాండర్, వివిధ రకాల సింహాసనాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వాటన్నింటిని ఎమ్మెల్యే దంపతులు తిలకించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ నవీన్‌తో పాటు కార్పొరేటర్లు వల్లం పద్మ రవి, ఆకుతోట తేజస్విశిరీష్, మహమ్మద్ ఫురా?న్, జెడ్ఆర్‌సిసి మెంబర్ చింతాకుల సునీల్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, ముఖ్యనాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

మట్టెవాడ : ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం శాశ్వత అధ్యక్షులు ఆడెపు రవీందర్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ వి ప్రధాన కార్యదర్శి విరారౌతు విజయ భాస్కర్‌రెడ్డి, కోశాధికారి శిరూప మదన్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, అన్నదాతలు కానిగంటి అశోక్, ఆడెపు ప్రశాంత్ కుమార్, మార్గం నాగరాజు, భరత్ పటేల్, నంది శశి కుమార్, జక్కు రామకృష్ణ, అంబాల రఘు, ఎనగల ప్రభాకర్, తాళ్లపల్లి శంకర్, కె.విజయ్, కనుకుంట్ల నరసయ్య బొమ్మగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘం ఆధ్వర్యంలో...

కాశిబుగ్గ : కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన గణపతికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బల్దియా మేయర్ గుండు సుధారాణి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సాయిరెడ్డిపల్లిలో మహాన్నదానం ....

నెక్కొండ : మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంపిటిసి బండారుపల్లి వినయ్ కుమారి శ్రీనివాస రావు ప్రారంభించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో సేవా కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీటీసీ చెప్పారు. గణపతికి ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, గణేష్ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే నెక్కొండలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.నెక్కొండలోని శ్రీ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల్లో భాగంగా సోమవారం సాయంత్రం మహాదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.

జమాల్‌పురంలో మహా అన్నదానం

పర్వతగిరి : మండలంలోని జమాల్‌పురంలో యంగ్ స్టార్‌యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు బాల్యా సాయి, రేవంత్ సాయి, రోహిత్, పిడుగు శేఖర్, బాల్యా ప్రజీత్‌కుమార్, భైరవోయిన వినయ్, పిడుగు దేవేందర్, భైరబోయిన రాధాకృష్ణ, పిడుగు నితిన్ కుమార్, జిల్లా వరుణ్ కుమార్, బండి వంశీకృష్ణ, కిట్టి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కొండోజు సుదర్శనాచారి ఆదివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, మెరుగు వెంకన్న, బొట్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు 2018 సాధారణ ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయకుండా, ప్రజలను మభ్య పెట్టే పథకాలను ఎన్నికల అవసరాలను దష్టిలో పెట్టుకొని కొత్త పథకాల పేరిట ప్రజలను మోసానికి గురి చేస్తు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం ఎంసీపీఐ (యు) వరంగల్ నగర కమిటీ సమావేశం కామ్రేడ్ ఐతం నాగేష్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గెలుపే ప్రామాణికంగా మోస పూరితమైన హామీలను ఇస్తూ అధికారం చేపట్టి సంపదను,దుర్వినియోగపరుస్తున్నారని,తద్వారా సమాజంలో ప్రజా సంక్షేమానికి బదులుగా, ప్రజా సంక్షోభం ఏర్పడి, అటు దేశం– ఇటు తెలంగాణ రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల నిలయాలుగా మారినాయని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని, ముమ్మాటికి ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో రాబోయే మూడు నెలలలో పెను మార్పులు సంభవించనున్నాయని, దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత సంక్షోభ స్థితికి నెట్టి వేయబడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని, పార్టీ శ్రేణులను మరియు ప్రజలను చైతన్య పరుస్తూ, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కషి చేయాలనిఅన్నారు. ఈ సమావేశంలో నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నాయకులు రాయినేని ఐలయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మారణ హోమంపై మసిపూతనే మహిళా బిల్లు ఆమోదం



నవతెలంగాణ-మట్టెవాడ

ఇటీవల పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహిళా బిల్లును ఆమోదింప చేయడం దేశ మహిళలకు ఏమాత్రం ఉపయోగపడదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ ఏర్పడి 150 ఏళ్లు అయిన సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు ఏరియాలోని విద్యానగర్ లో సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ఏప్రిల్, మే నెలలో మణిపూర్ రాష్ట్రంలో మోడీ ప్రభుత్వం హిందూ ఫాసిస్టు శక్తులు ఆదివాసి ప్రజలపై జరిపిన దాడి హత్యాకాండ ప్రపంచ ప్రజానీకం ముందు, దెబ్బతిన్న తన ప్రతిష్ట పెంచుకోవడానికి ఈ మహిళా బిల్లును తెచ్చిందే తప్ప ప్రస్తుతం మహిళలకు ఇది ఉపయోగపడేది కాదని ఆయన అన్నారు. ఈ రాజకీయ పార్టీలకు నిజాయితీ చిత్తశుద్ధి ఉంటే దేశంలో సగభాగంగా ఉన్న మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి అందులో బీసీలకు కూడా కల్పించాలని అని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు వాడపల్లి అజయ్ బాబు మాట్లాడుతూ సనాతన ధర్మం అనేది వర్ణాశ్రమ ధర్మమని ఇది కుల వ్యవస్థను నిలిపేదిగా దురాచారాలను అమలు చేసేదిగా ఉంటుందని అందుకే జ్యోతిబాపూలే లాంటి మహాత్ములు సమానత్వం కోసం పోరాడి విద్యాలయాలు స్థాపించి దళిత పేద ప్రజలకు విద్యనందించారని అన్నారు. మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు మాట్లాడుతూ తరతరాలుగా దేశ ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులు హరించే ప్రభుత్వాలు వస్తున్నాయని రాజ్యాంగపరంగా ఉన్న ఈ హక్కులను నిలబెట్టుకుంటూ మహాత్మ జ్యోతిబాపూలే మార్గంలో పయనించాలని ఆయన అన్నారు. ఈ సదస్సుకు ఐఎఫ్టియు నగర అధ్యక్షులు బన్న నర్సింగం, ప్రజా సంఘాల నాయకులు బండి కుమార్ , శంకర్ లింగం, ఖాన్, ఎండి అక్బర్, సాంబయ్య, శంకర్ ,ప్రభాకర్ ,రాజు హరిబాబు, ఎర్ర జయ బాబు, కష్ణ, చంద్రయ్య, అశోక్ , నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం : అన్సారీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గత పదేళ్లుగా ముస్లిం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్, మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ అన్సారీ అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని అబ్బుస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ముస్లిం డిక్లరేషన్ ఆవిష్కరణ మరియు సంకల్ప సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారీ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలలో భాగంగానే చూస్తున్నారని అన్నారు. రాజకీయ నామినేటెడ్ పదవులలో బడ్జెట్ కేటాయింపులలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ సబ్సిడీ లోన్లు ఇలా ఏ రంగాలలో చూసిన ముస్లింలకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదన్నారు. అత్యంత పేదరికంలో జీవనం గడుపుతున్న ముస్లింల కోసం కేసీఆర్ తన పది సంవత్సరాల పాలన కాలంలో ఏ ఒక్క ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టలేదని గుర్తు చేశారు. తెలంగాణలో ముస్లింల సామాజిక ఆర్థిక రాజకీయ సమస్యలను రాజకీయ ఎజెండా మీదికి తేవడానికి తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జెయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర అధ్యయనం జరిపి మొత్తం 22 డిమాండ్లతో తెలంగాణ ముస్లిం రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీతో సహ ప్రధాన రాజకీయ పార్టీలు ప్రకటించే తమ తమ మేనిఫెస్టోలలో ముస్లిం డిక్లరేషన్‌లోని డిమాండ్లను పొందపరచిన పార్టీలకే ముస్లింల మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కవి, రచయిత తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జాక్ రాష్ట్ర నాయకుడు షేక్ యూసఫ్ బాబా, తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జాక్ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ సలీం పాషా కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుశ్రు పాషా, రాజా రామ్మోహన్ వివిధ పార్టీల నాయకులు సయ్యద్ మసూద్, ఎండి రహీం, ఎండి అయాజ్, వలీవుల ఖాద్రి, ప్రోగ్రాం కన్వీనర్లు ముషయిద్ తహశీర్, అబ్దుల్ ఖార్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-మట్టెవాడ

తూర్పు నియోజక వర్గంలోని 27, 40 డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా 27వ డివిజన్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో రూ.3 కోట్లతో డ్రైనేజ్ సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఉర్సు కరీమబాద్ లో నూతనంగా నిర్మించిన కళాభవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఆయన ఎస్‌కే గౌడ్ కళాక్షేత్రంగా ఉర్సు కళాభవనానికి నామకరణం చేసి ఓరుగల్లు కళాపరిషత్ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళలకు కాణాచి ఈ ఓరుగల్లు అని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. కళాకారులు, ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఈ కళాభవనాన్ని ఎస్‌కే గౌడ్ కళాక్షేత్ర భవనంగా నామకరణం చేస్తున్నామన్నారు. ఈ ప్రాంత బిడ్డగా కళాకారులను గౌరవించుకోవడం తన బాధ్యతని ఎమ్మెల్యే అన్నారు. రూ.15కోట్లతో ఉర్సు బండ్ అభివృద్ధి చేస్తున్నామని అక్కడే కల్చరల్ ఆడిటోరియం నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కళాభవనానికి కావల్సిన తోడ్పాటును అందిస్తూ కళాకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల కోరిక మేరకు ఈ భవనాన్ని నేటి నుండి ఎస్‌కే గౌడ్ కళాక్షేత్రంగా నామకరణం చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఓరుగల్లు కళాపరిషత్ కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి జయ్, ఓరుగల్లు కళా పరిషత్ అధ్యక్షులు యెర కోటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి తిరుమలయ్య, సోల్తీ వెంకట్ లక్ష్మీ, కళా పరిషత్ సభ్యులు, చింతకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ధనం అంటే లెక్కలేదా..?



నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట మండల కేంద్రంలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాధనం అంటే లెక్కలేకుండా పోయింది. ప్రతీ ఏటా ప్రజల నుండి వివిధ పన్నుల ప్రణాళిక బద్ధంగా రూపొందించే పన్నులలో సదరు శాఖ అధికారులు పర్యవేక్షణ లేక లక్షలాదిరూపాయలు ప్రజాధనం వధా అవుతుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శిథిల వ్యవస్థలో ఉన్న ఆర్ అండ్ బి బస్టాండును హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు అభివృద్ధి లక్ష్యంగా, తమ వంతు సహాయంతో తమ సొంత డబ్బులతో రూ.6 లక్షల ఖర్చులతో స్వామి వివేకానంద విగ్రహాన్ని,శిథిలావస్థలో ఉన్న ఆర్అండ్‌బి బస్టాండ్‌ను నూతనంగా తీర్చిదిద్దిన కొద్ది రోజులకే అభివృద్ధి పేరుతో తొలగించడంతో వారి ఆశలు అడియాశలయ్యాయి. మండల కేంద్రంలోని 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా నూతన నిర్మించిన బస్టాండు రోడ్డుకు అడ్డుగా ఉందని ఇష్టానుసారంగా, ఆ బస్టాండ్ ను కూల్చివేశారు. బస్టాండు రోడ్డుకు పరిమితికి మించే ఉన్నదని, రోడ్డుకు అడ్డుగా లేదని ఒక పక్కకు ఉంది కదా! ఇదేంటని స్థానికులు ఆరాతీయగా కాంట్రాక్టర్ చేసిన నిర్వాహకమని తెలిసింది. రెండుశాఖల అధికారులు మధ్య సమన్వయం లేకపోవడంతో లక్షలాది రూపాయలు ప్రజాధనం ఇలా వృథాగా పోతుంది, ఇదే ప్రాంతంలో జలమండలి అధికారులు వేయాల్సిన పైపులైను పనులను త్వరగా పూర్తి చేయకపోవడంతో రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీ టీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టకముందే పైపులైన్ పనులను, సైడ్ కాలువలు, విద్యుత్ స్తంభాల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇంత జరిగినా ఆర్ అండ్ బి అధికారులు, పంచాయతీరాజ్‌శాఖ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. మాకేంటి ప్రజల సొమ్మే కదా అన్నట్లు అధికారులు వ్యవహరించడం చూస్తుంటే ప్రజాధనంపై వారికున్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుంది.

వజ్రోత్సవాల సందర్భంగా సాంస్కృతిక పోటీలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకుంటున్న వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా ఆదివారం చాంబర్ కార్యాలయంలో సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ అర్జున్ యస్. దేవ్, డీఏం అజ్మీర రాజునాయక్, డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ జనరల్ మేనేజర్ అనుముల నర్సింహమూర్తి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కేవలం వ్యాపారం, లాభాలు మాత్రమే కాకుండా వజ్రోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వ్యక్తుల్లో ప్రతిభను వెలికి తీసి సమాజానికి అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాశ్చాత్య సంస్కృతికి మొగ్గు చూపుతున్న ప్రస్తుత తరుణంలో ఇంకా మన సాంప్రదాయ కళల పట్ల శ్రద్ధ చూపుతున్న కళాకారులం దరికి ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ అధ్యక్షుడు తుమికి రమేష్‌బాబు, గౌరవ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్, ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్, ప్రతినిధులు కైలాస హరినాథ్, సుదాటి రాజేశ్వరరావు, గాజుల సుమన్, కంచ సంపత్, గౌరిశెట్టి శ్రీనివాస్, రాయిశెట్టి సత్యనారాయణ, భూపతి ప్రభాకర్, వెల్డి చక్రధర్‌లు పాల్గొన్నారు.

వృద్ధుల యోగక్షేమాలు చూడాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో గల సీఎస్ఐ చర్చిలో వృద్ధులను పాస్టర్ చైర్మన్ సహోదరు, ఫాస్టేట్ సెక్రెటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహోదరు మాట్లాడుతూ మన ఇంట్లో ఉంటున్న వృద్ధులను గౌరవించి వారి యోగక్షేమాలు చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్వప్న , కన్నం భాస్కర్, రమేష్, హనుక్, రంజిత్ , రవి, శోభన్, అనిల్ , మర్రి నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పోరాట ఫలితమే నీలికుర్తికి బైపాస్ రోడ్

సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని నీలుకుర్తి గ్రామంలో 8 ఫీట్ల రోడ్డు ఇర్కుగా ఉండటం వలన వాహనాలు రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పరిస్థితిని చూసి సీపీఐ పోరాటం చేసిందని మా పోరాట ఫలితంగానే బైపాస్ రోడ్డు నిర్మాణం అని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. ఆదివారం నిలికుర్తి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్డు వైపు నుంచి వచ్చే వాహనాలకు గాని ఎటువైపు నుంచి వెళ్లే వాహనాలకు గాని ఇరుకు రోడ్ల వల్ల వాహనదారులు ఇబ్బందులకు సంవత్సరాల నుండి గురవుతున్నారని, గ్రామంలో 30 ఫీట్ రోడ్డు చేయడానికి కొన్ని సంవత్సరాల నుండి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామంలో ఉన్న ప్రజలు ఇళ్లను కోల్పోవాల్సి వస్తుందని గ్రహించినట్లు తెలిపారు. కాబట్టి ప్రజలు ఒప్పుకోకపోవడం వలన గ్రామ చివర్లో నుండి బైపాస్ రోడ్డుని గ్రామాలకి వెళ్లడానికి సులువుగా వ్యవసాయ వాహనాలు వ్యవసాయ పనిముట్లు అంశాలకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేకుండా బైపాస్‌ను నిర్మించడం జరిగిందనికి దీని కోసం సిపిఐ గత పది సంవత్సరాల నుంచి పోరాటం చేయడం జరిగిందన్నారు. ఈ పోరాట ఫలితమే బైపాస్ రోడ్డు నిర్మాణం చేసినందుకు ప్రభుత్వానికి స్థానిక ప్రజా పతినిధులకి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ గ్యారంటీ హామీలను ప్రజలకు వివరించాలి

టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ గ్యారెంటీ హామీలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొమ్మకల్లు గ్రామంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలు కేటాయిస్తూ, అర్హులైన పేదలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగదని, కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన గంగారపు వీరమల్లు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, ధరావత్ మోతీరామ్, ధరావత్ శంకర్, రంగు అశోక్, బీసు నాగరాజు, పొడిశెట్టి మధు, వీరయ్య, మల్లయ్య, రవి, యాదగిరి, సంపత్, రామయ్య, బాలు, జంపయ్య, సారయ్య, నిమ్మల బిక్షం, ఎస్కే అన్వర్, రామ్మూర్తి, నిమ్మల స్రావిక, బీసు సునీత, ఎస్కే సలీమ, బీసు భద్రమ్మ, మడిపెద్ది మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం : చరణ్ రెడ్డి

నవతెలంగాణ-ఇనుగుర్తి

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేకత విధానాలు వైఫల్యాలపై పోరాటం చేస్తూ ముందుకు సాగాలని జిల్లా యూత్ కాంగ్రెస ప్రధాన కార్యదర్శఇ కొట్టం చరణ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు గంధసిరి శ్రావణ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మిట్ట గడుపుల యాకూబ్, కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుల బలిదానాలను గుర్తించి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, లీకేజీల పేరుతో ఉద్యోగుల ప్రశ్నాపత్రాలను ప్రభుత్వం అమ్ముకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నదునూరు ప్రశాంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మహంకాళి రాము, టౌన్ యూత్ అధ్యక్షులు గండు అజయ్ గౌడ్, లాలు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జీవన్ నాయక్, సుధీర్, జానీ, వినోద్, రాజు రాము, ముఖేందర్, మహేందర్ నాయక్, స్టాలిన్, నరేష్ పాల్గొన్నారు.

గిరిజన రైతులే లక్ష్యంగా.. మిరపనారు విక్రయం

అవగాహన లేని వారికి లైసెన్స్ - చోద్యం చూస్తున్న అధికారులు



నవతెలంగాణ-నర్సింహులపేట

పెస్టిలైజర్ షాప్‌లలో యజమానులే మిరప నారు అమ్మకాలు చేస్తున్న సంఘటన మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది. మండలంలోని పెట్టైజర్ షాప్ యజమాని ఏకంగా ఆయన షాపులోనే మిరప నారను దించుకొని, అమాయకమైన గిరిజన రైతులను ఆసరాగా చేసుకుని విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్నారు. మండలంలో విచ్చలవిడిగా నకిలీ మిరప నారు, బయో క్రిమిసంహారక మందులతో వ్యాపారులు రైతులను నట్టేట ముంచుతున్నారు. వ్యవసాయ అధికారులు క్రిమిసంహారక మందుల వ్యాపారులతో కుమ్మక్కై నామమాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అమాయక రైతులను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు రైతులకు అధిక ధరలకు క్రిమి సంహారక మందులు విక్రయాలు చేపడుతున్నారు. రైతులకు మందులు కొనుగోలు చేసినప్పుడు రైతులకు బిల్లులు ఇవ్వకుండా వ్యాపారులు డైరీలో రాసుకుని విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. నకిలీ క్రిమిసంహారక మందులను అరికట్టవలసిన వ్యవసాయ శాఖ అధికారులు వ్యాపారులు, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. మార్కెట్లో ప్రతి దుకాణంలో క్రిమిసంహారక మందుల వివరాలు బోర్డులో ధరల వివరాలు స్టాక్ వివరాలు పొందుపరచి ఉండాలి కానీ అవి ఏమీ పెట్టకుండా ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతోనే మండల వ్యాప్తంగా నకిలీ మిరప నారు, క్రిమి సంహారక మందుల విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మార్కెట్లో దొరికే క్రిమిసంహారక మందులు అసలో..? నకిలీవో..? తెలియక రైతులు లబోదిబోమంటున్నారు. ఎటువంటి లైసెన్స్ లేకుండానే గ్రామంలో విక్రయాలు చేపడుతున్నారు. వ్యాపారులకు సరైన అవగాహన లేకపోవడం, పైగా ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతున్నట్లు పలు రైతులు ఆరోపిస్తున్నారు. లైసెన్సుడు వ్యాపారులకు కనీస పరిజ్ఞానం లేకపోవడం వారికి వ్యవసాయ శాఖ అధికారులు ఎలా లైసెన్సులు ఇచ్చారో..? అవగాహన లేని వారికి లైసెన్స్ ఇవ్వడంపై మండల రైతులు, రైతాంగం బగ్గుమంటుంది.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు కళ్ళు తెరిచి నాణ్యమైన క్రిమిసంహారక మందులు విక్రయాలు జరిపేందుకు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే సహకారంతో రామన్నగూడెం అభివృద్ధి

రైతు బంధు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగూడెం గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందంటే అది ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతోనే అని రైతు బంధు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఎమ్మెల్యే సొంత నిధి అయిన సిడిఎఫ్ నిధుల నుండి సుమారు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ఆ గ్రామ సర్పంచ్ కాశమల్ల పద్మ సాయిలుతో కలిసి పనులు ఆదివారం పూర్తి చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతోనే నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. గత పాలకులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో నేడు కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇతర చిల్లర పార్టీల నాయకులు కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని వారి మాటలను ఎవరు నమ్మవద్దన్నారు. మళ్ళీ కూడా రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా గెలుస్తాడని మంత్రి పదవి చేపట్టి మన మండలాన్ని బంగారు మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెరుమాండ్ల సుమలత మురళి, వార్డు సభ్యులు బుర్ర లక్ష్మి, పాశం శోభన్‌బాబు, కాశమల్ల వెంకన్న,వడ్డబోయిన పుష్ప బాబురావు, గ్రామ నాయకులు బండి సోమయ్య, కనకం వీరయ్య, కుమార్, ముత్తయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూలిన బ్రిడ్జిని నిర్మించాలి

బీఎస్పీ జిల్లా ఇంచార్జి విజయ్ కాంత్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం తానంచర్ల పాలేరు వాగు బ్రిడ్జి వరద తాకిడికి ధ్వంసం కాగా రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిడ్జిని నిర్మిచాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జి యల్.విజయ్ కాంత్ అన్నారు. ఆదివారం జిల్లా నాయకులతో కలిసి బ్రిడ్జిని సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తానంచర్ల నుండి వాల్య తండాకు పోయే రోడ్డు మార్గంలో పాలేరు వాగుపై వున్నా పురాతనమైన బ్రిడ్జి శిథిలమై కూలిపోవడం వల్ల రాకపోకలకుతీవ్ర అంతరాయం కలిగి అటువైపుగా ఉన్న వివిధ గ్రామ పంచాయతీ ప్రజలు మండల కేంద్రమైన మరిపెడ (బంగ్లా)కి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బ్రిడ్జి దాటడం ప్రాణాప్రాయంగా ఉందని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ వెంటనే బ్రిడ్జిని నిర్మాణం చేపట్టి స్థానిక సమస్య పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐతం ఉపేందర్,నియోజకవర్గ అధ్యక్షుడు భాషి పంగు మహేందర్, తానంచర్ల సెక్టార్ కమిటీ అధ్యక్షుడు పోలెపాక ప్రవీణ్, పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై ఫిర్యాదు

నవతెలంగాణ-నర్సింహులపేట

కులం పేరుతో దూషించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భానోత్ సాలమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు. మండలంలోని వంతడపల గ్రామానికి చెందిన భానోత్ సాలమ్మ, అదే గ్రామానికి చెందిన కమటం వెంకన్న గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బాలు, వెంకన్న, బద్రు తదితరులు ఉన్నారు.

జీవో నెంబర్ 3కి చట్టబద్రత కల్పించాలి

టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

జీవో నెంబర్ 3కి చట్టభద్రత కల్పించాలని టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లావుడియా రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రభావిత ప్రాంతాల్లో (4 పాత జిల్లాలు అయిన ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్) అయిన అడక్వసి కాకుండా చూడాలని కోరారు. సంఘానికి కొన్ని రోజులు మాత్రమే నాయకత్వం చేస్తారని, కానీ కులానికి జీవిత కాలం రుణపడి ఉంటామని, పలు సంఘాలు చేసే ప్రయత్నం వల్ల జాతి లాభపడాలి కానీ నష్ట పోవద్దని, ఇప్పటి వరకు జాతికి జాతిలో ఉన్న ఉపాధ్యాయులకు మంచి సేవలు చేశారని, కానీ ఇప్పుడు జాతి ఉపాధ్యాయులు నష్ట పోయే పరిస్థితి ఉందని, జిఓ నెంబర్ 3 ద్వారా జీవితాన్ని నాయకత్వాన్ని పొందిన వారు జాతి ఉపాద్యాయులను ఇతరుల దగ్గర తలదించుకునేల చేయవద్దని, అది మన నాయకత్వానికి మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్యామ్ లాల్, భద్రు నాయక్, భావు సింగ్, చిరంజీవి, మురళి, రాందాస్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ బీజేపీలో పట్టున్న నేత

నవతెలంగాణ-నరసింహులపేట

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపిలో సమర్థవంతమైన యువ నాయకుడిగా ప్రభాస్ నాయక్ తనకంటూ గుర్తింపు పొందాడు. ప్రశ్నించే యువ గొంతుకగా, యూత్ ఫాలోయింగ్ ఉన్న నేతగా, బిజెపి పార్టీ క్యాడర్‌ను కాపాడుకునే నేతగా కార్యకర్తలలో గుర్తింపు పొందాడు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ఎదుర్కొనే సత్తా కలిగిన నాయకుడిగా, సుమారు 35 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన నాయకుడితో పోటీపడే నాయకుడిగా పేరు సంపాదించడం నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా చర్చ నడుస్తుంది. ప్రస్తుత నాయకులకు దీటైన సొంత టీమ్‌ను ఏర్పాటు చేసుకొని, బీఆర్ఎస్ నేతలను టార్గెట్ గా డోర్నకల్ బిజెపిలో జోష్ నింపిన బలమైన నేతగా ఎదిగారు. అధిష్టానంతో సంబంధాలు కలిగి ఉండడం, జిల్లా బిజెపి సీనియర్ నాయకులతో సహకారం కలిగి ఉండడం ప్రభాస్ నాయక్ కలిసి వచ్చే అవకాశంగా భావించవచ్చు.

పలు గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ఎన్నిక కొనసాగుతుంది. ఆదివారం కోబల్ తండా, వెంగంపేట, చిన్న ఎల్లాపురం, భూపతి పేట, సీతానగరం, దామరవంచ, చక్రు తండా గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఎన్నుకున్నారు. కోబల్ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ గ్రామ అధ్యక్షుడుతేజావత్ హీరాసింగ్, ఉపాధ్యక్షుడుఇస్లావత్ సుమన్,ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్కు,(సుమన్), యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుగుగులోత్ గణేష్,వెంగంపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షుడుకట్ల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడుబొడ్డు వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి పెద్దికాసు కుమార స్వామి, యువజన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడుబానోత్ రాజుచిన్న ఎల్లాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగుగులోత్ వెంకట్రాం, ఉపాధ్యక్షుడు కున్సోత్ రమేష్, ప్రధాన కార్యదర్శ ఆవుల కుమార స్వామి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల మహేష్, భూపతి పేట గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గెల్లే రాజబాబు, ఉపాధ్యక్షులుపెదకాసు రవి, ప్రధాన కార్యదర్శిపోగులకొండ సంపత్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఎల్లబోయిన కార్తిక్, సీతానగరం గ్రామ కమిటీఅధ్యక్షులుమారం కిషన్ రెడ్డి, ఉపాధ్యక్షులుబుద్ధ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగుజ్జ దేవేందర్ రావు, దామరవంచ గ్రామ కమిటీ అధ్యక్షులు గాదె వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాంకుడోత్ బీక్కు, ప్రధాన కార్యదర్శి నునావత్ శ్రీనివాస్, శక్రు తండా గ్రామ కమిటీ అధ్యక్షులు పుప్పాల నాగరాజు, ఉపాధ్యక్షులుబానోత్ యాకూబ్, ప్రధాన కార్యదర్శి రాజులను ఎన్నుకున్నారు. ఈ కమిటీల ఎన్నికలలో మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ ప్రెసిడెంట్ రసూల్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, రాసమల్ల యాకయ్య, గోపగాని యాదగిరి, సూర గంగయ్య, సూర శ్రీను మరియు గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో అన్నదానం గొప్పది : వద్దిరాజు దేవేందర్



నవతెలంగాణ-ఇనుగుర్తి

అన్ని దానాలలోకంటే అన్నదానం గొప్పది, పవిత్రమైనదని గాయత్రీ గ్రూప్ ఆఫ్ కంపనీస్ యజమాని వద్దిరాజు దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద ఏర్పాటు చేసిన 'మహా అన్నదానం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని ప్రజలంతా సంతోషంగా ఉండాలని దేవేందర్ పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు నైవేద్యాలను అందించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కాదునూరి వెంకటేశ్వర్లు, ఆండాలు, నిర్వాహకులు కాదునూరి సతీష్, ఈగల శ్రీను, చాగంటి జంపయ్య, లింగాల నారాయణ, వెంపటి సందీప్, మామిడాల వీరన్న, వీసారపు అచ్చిరెడ్డి, ఎండీ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-గూడూరు

స్థానిక పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సిఐ ఫన్నీధర్, ఎస్ఐ రాణా ప్రతాప్, ఎస్సై వంశీధర్, గంగారం ఎస్సై దిలీప్‌లు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రుగూడెంలో ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేసిన వినాయక మండపం వద్ద రాయరాకుల సోనీ రంజిత్ కుమార్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ గోపీనాథ్ దంపతులు, రాయరాకుల భూపాల్, లక్ష్మణ్, నరేందర్, బానోత్ లక్ష్మణ్ నాయక్, నునావత్ వీరన్న రాజ్ కుమార్ దంపతులు, మాజీ ఎంపీటీసీ అయిలబోయిన సమ్మక్క పాల్గొన్నారు. గూడూరు చిట్యాలగడ్డ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహ అన్నదాన అన్నదాన కార్యక్రమం దాత చిట్టి (బాలాజి) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు అధ్యక్షులు బాషిపాక నవీన్ కుమార్,కార్యదర్శి రుపాని రాజు, పింద్ర్యల స్వామి, రుపానీ వెంకటేష్, రుపాని మల్లేష్,మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.